## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

గుంటూరు



APTEL /25/A2478

# క్రైం కౌంటర్


webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 253 సోమవారం 25- 05 - 2026 పేజిలు : 4 వెల. 2/-









కీ. శే.కటికల నాగయ్య గారి జ్ఞాపకార్థ కూడిక లో నివాళులు అర్పించిన MEF నాయకులు



క్రైమ్ రిపోర్టర్ కటికల వరప్రసాద్ గారు, వారి యొక్క తండ్రి కీర్తిశేషులు కటికల నాగయ్య గారు జ్ఞాపకార్థ కూడిక లో కలిసి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోవీజుఖీ సీనియర్ నాయకులు చిలక జాన్సన్ మరియు MEF నాయకులు పారుపల్లి రమేష్ పాల్గొన్నారు

## అప్రకటిత విద్యుత్ కోతలతో

# నరకయాతన!

### సమయపాలన పాటించని అధికారులు..

### ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్న గ్రామీణ ప్రజలు

### HRPCI చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు:



మండలంలో విద్యుత్ సరఫరా వ్యవస్థ పూర్తిగా పడకేసింది. గత కొన్ని రోజులుగా మండలంలో ఎప్పుడు కరెంట్ ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందస్తు సమాచారం లేకుండా విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. కనీస సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పసిపిల్లలు, వృద్ధులు, రోగులు నరకయాతన పడుతున్నారు. జిల్లాలో మునుపెన్నడూ లేని అత్యధిక ఉ ష్ణోగ్రతలు నమోదు అవుతున్న తరుణంలో, ఈ నిప్పుల కొలిమి లాంటి ఎండల్లో కరెంట్ లేకపోవడంతో ఇళ్లలో ఉండలేక సామాన్య జనం విలవిలలాడిపోతున్నారు. ముఖ్యంగా పసిపిల్లలు, వృద్ధులు, రోగులు ఉ క్కపోతకు తాళలేక నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రి సమయాల్లో సైతం గంటల తరబడి విద్యుత్ నిలిపివేయడంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతూ రోడ్ల మీద కాలక్షేపం చేస్తున్నారు. దోమల కాటుకు తోడు, ఉక్కపోత తోడై జనం రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని..**

నిరంతర విద్యుత్ కోతలు, లో-వోల్టేజీ సమస్యల కారణంగా గృహోపకరణాలు, ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు పనిచేయక పాడైపోవడమే కాకుండా, రాత్రి వేళల్లో అంధకారం అలుముకోవడంతో గ్రామీణులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాములు, విషకీటకాల భయంతో ప్రజలు రాత్రి పూట ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర నిరసన**

విద్యుత్ కోతలపై స్థానిక అధికారులను ప్రశ్నిస్తే కనీస సమాధానం చెప్పే నాథుడే కరువయ్యాడని మండల ప్రజలు మండిపడుతున్నారు. సమస్యను పరిష్కరించాల్సింది పోయి, అధికారుల పంతాలు, నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఈ పరిస్థితి దారుణంగా తయారైందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉ న్నతాధికారులు స్పందించి మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలకు స్వస్తి పలికి, నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రవి మంగళపురి ( హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ఉ పాధ్యక్షుడు,
చిత్తూరు జిల్లా.

మరియు

సీనియర్ జర్నలిస్ట్
కార్వేటి నగరం.

## శాంతిభద్రతలకువిఘాతం కలిగిస్తే చర్యలు


**మే 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. ఆదివారం జిల్లావ్యాప్తంగా పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ.. ప్రజల రక్షణకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని, యువతను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఈ సందర్భంగా నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, పాత నేరగాళ్లు, రౌడీషీటర్ల ఇళ్లతో పాటు అనుమా నాస్పద, సమస్యాత్మక ప్రాంతాల్లో ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు, అక్రమ మద్యం, నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వెలుగోడు పోలీసు స్టేషన్ పరిధిలోని రేగడగూడూరు, నందికొట్కూరు పీఎస్ పరిధిలోని షికారిపేట, సుండి పెంట పీఎస్

3 లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్నక్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# గుంటూరు రైల్వే స్టేషన్ లో గుర్తుతెలియని మృతదేహం కలకలం





క్రైమ్ కౌంటర్ న్యూస్... గుంటూరు రైల్వే స్టేషన్ లో నీ 8 వ నెంబర్ ప్లాట్ ఫామ్ పై శనివారం సాయంత్రం గుర్తు తెలియని మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు సుమారు 35 40 ఏళ్ల మధ్య లో ఉన్న మృతుడి జాతిపై ఎన్ లవ్ ఎస్ అని పచ్చబొట్టు ఉంది తెలుపు రంగు షర్టు ధరించి ఉన్న మృతదేహం ని పోస్టుమార్టం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు మృతదేహం మృతుడి వివరాలు తెలిసినవారు 924758571 9 నెంబర్ కి సంప్రదించవలసిందిగా పోలీసులు కోరుచున్నారు.....

# వడగాల్పులకు మృతి చెందిన మత్స్యకార కుటుంబానికి ఆర్ధిక సాయం



వేటపాలెం మే 24 (క్రైమ్ కౌంటర్) వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని వినాయకపురం ఎన్టీఆర్ ఫిష్ మార్కెట్‌లో చేపల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబానికి చెందిన కొందూరి పోలయ్య వడగాల్పుల కారణంగా మృతి చెందారు. ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

మృతుడి కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం ఎన్టీఆర్ ఫిష్ మార్కెట్ పాటదారులు కీర్తిశేషులు సజ్జ వేణుగోపాల్ రావు గారి జ్ఞాపకార్థం రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన కుమారుడు సజ్జ సురేష్ దుర్గాప్రసాద్ స్వయంగా ముందుకు వచ్చి ఈ సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.

ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మార్కెట్‌లో చేపల వ్యాపారం చేసుకునే పేద కుటుంబాలకు ఎటువంటి అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని తెలిపారు. మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన సజ్జ సురేష్ దుర్గాప్రసాద్‌ను గ్రామ ప్రజలు అభినందించారు.

# ఐ.వి.ఎఫ్ బాపట్ల జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా



చీరాల, మే 24 (క్రైమ్ కౌంటర్): చీరాల పట్టణంలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో ఐ.వి.ఎఫ్ (ఇంటర్నేషనల్ వైస్ ఫెడరేషన్) బాపట్ల జిల్లా కమిటీల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల శాసనసభ్యుడు ముద్దులూరి మాలకొండయ్య, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరై నూతన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం ఐ.వి.ఎఫ్ రాష్ట్ర కమిటీ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సమాజానికి అండగా నిలుస్తున్న చీరాల ఎమ్మెల్యే ముద్దులూరి మాలకొండయ్య కి "ఆర్యవైశ్య ఆత్మబంధువు" బిరుదును ఘనంగా ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యత, వ్యాపార వర్గాల అభివృద్ధికి ఐ.వి.ఎఫ్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళను కుటుంబానికి చేర్చిన పోలీసులు. మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే చదలవాడ.

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి :జి.ఎం.కె. గాంధీ)–పల్నాడు జిల్లా నరసరావుపేటలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఎండలో అలమటిస్తున్న మతిస్థిమితం లేని మహిళను గుర్తించి ఆమెకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యులకు సురక్షితంగా చేరేలా చర్యలు తీసుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. ఎమ్మెల్యే అరవింద బాబు పార్టీ కార్యక్రమాలు ముగించుకుని నివాసానికి వెళ్తున్న సమయంలో నరసరావుపేట ఫ్లైఓవర్ సమీపంలోని శారదాంబ థియేటర్ వద్ద ఒక మహిళ ఎండలో తిరుగుతూ కనిపించింది.ఆమె పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై వంశీకృష్ణ, మహిళా ఎస్ ఐ అరుణ పోలీసు సిబ్బంది తో పాటు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళను స్టేషన్‌కు తరలించారు. మహిళకు తాగునీరు, ఆహారం అందించి ఆమెను ఓదార్చారు. అనంతరం మహిళతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. మహిళ పేరు లక్ష్మి అని గుర్తించిన పోలీసులు ఆమె కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి రామిరెడ్డి పేటలో నివసిస్తున్న ఆమె బంధువులను సంప్రదించారు.పోలీసుల సమాచారం మేరకు స్టేషన్‌కు చేరుకున్న కుటుంబ సభ్యులు లక్ష్మిని చూసి భావోద్వేగానికి గురయ్యారు. కొంతకాలంగా ఆమె కనిపించకుండా పోవడంతో ఆందోళన చెందుతున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. సమయానికి స్పందించి ఆమెను సురక్షితంగా తమకు అప్పగించిన ఎమ్మెల్యే మరియు పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మహిళ కుటుంబ పరిస్థితిని తెలుసుకుని వారికి ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే మహిళను జాగ్రత్తగా



చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు.మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని కుటుంబ సభ్యులు నిర్లక్ష్యం చేయకుండా చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. సమయానికి స్పందించి మహిళను రక్షించిన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై వంశీకృష్ణ, అరుణ మరియు పోలీసు సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు సేవ చేయడంలో పోలీసులు మానవత్వంతో వ్యవహరించడం అభినందనీయమని అన్నారు.స్థానికులు కూడా ఎమ్మెల్యే మరియు పోలీసుల మానవత్వపూర్వక చర్యలను ప్రశంసించారు.ఎండ తీవ్రత అధికంగా ఉన్న ఈ సమయంలో నిరాశ్రయులు, వృద్ధులు, మతిస్థిమితం లేని వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరూ మానవత్వం తో స్పందించాలని ఇలాంటి వారు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# నేడు జరగనున్న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక', రెవెన్యూ క్లినిక్ ల రద్దు.



క్రైమ్ కౌంటర్:?నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)?పల్నాడు జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రత నేపథ్యంలో 25 వ తేదీ, సోమవారం నిర్వహించాల్సిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక',రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహా ఒక ప్రకటనలో వెల్లడించారు.జిల్లాలో ప్రస్తుతం అసాధారణంగా వీస్తున్న తీవ్రమైన వడగాల్పులు,రికార్డు స్థాయిలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. కావున సోమవారం జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలు, అర్జీదారులు ఎవరూ కలెక్టరేట్‌కు రావద్దని ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.?ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఇంచార్జ్ కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత ముదిరే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా వృద్ధులు,గర్భిణీలు, చిన్న పిల్లలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎవరూ బయట తిరగవద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ నిరంతరం మంచినీరు,మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకుంటూ డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# చెరుకు రసం బాటిల్స్ పంపిణీ





నరసరావుపేట పట్టణంలో 24/ 5/ 26 ఆదివారం ఉదయం 11 గంటలకు వరాల మహాలక్ష్మమ్మ చెట్టు దగ్గర శ్రీ కల్పవల్లి సేవా ట్రస్ట్ చైర్మన్ వెల్లంపల్లి కేశవరావు ఆధ్వర్యంలో ప్రజలకు చెరుకు రసం మరియు ఈత పళ్ళు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనమర్లపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దొగిపర్తి విజయ్ కుమార్ గుప్త, చేగు వెంకటేశ్వరరావు, బత్తుల మురళి, పొట్టి హనుమంతరావు, తాడువాయి శ్రీనివాసరావు, పొట్టి వెంకటేశ్వర్లు, వేల్చూరి జగన్నాథం గార్లపాటి బ్రహ్మం, కొత్తూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనమర్లపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల ఇబ్బందిని గుర్తించి ప్రజల దాహార్తిని తీర్చడానికి చెరుకు రసం బాటిల్స్, గతంలో ఈత పళ్ళు తాటి ముంజలు కటోర, పటిక బెల్లం బార్లీ గింజలు కలిపిన పానీయం అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా వారిని అభినందించారు.

# ప్రజల ప్రాణరక్షణే లక్ష్యంగా రెడ్ క్రాస్ శిక్షణా శిబిరం

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి : జి.ఎం.కె. గాంధీ) -- గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించి ప్రాణాలను కాపాడటంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో కీలకమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ప్రతినిధులు పేర్కొన్నారు.ప్రజల్లో ప్రాణరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు గ్రామీణ వైద్యులకు ఆధునిక ప్రథమ చికిత్స నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో స్థానిక ఎం.ఏ.ఎం కళాశాల ప్రాంగణంలో "సీనియర్ ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు,వైస్ చైర్మన్ కె.ఎం.ఎన్.వి. శ్రీనివాస గుప్తా, కోశాధికారి డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ ప్రమాదాలు, గుండెపోటులు,పాము కాట్లు వంటి అత్యవసర పరిస్థితుల్లో "గోల్డెన్ అవర్"లో సరైన ప్రథమ చికిత్స అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులు దూరంగా ఉండే సందర్భాల్లో గ్రామీణ వైద్యుల స్పందన ఎంతో ముఖ్యమని అన్నారు. వైస్ చైర్మన్ కె.ఎం.ఎన్.వి.శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని నేర్చుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కోశాధికారి డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతుల్లో ప్రథమ చికిత్స అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చున్నారు. ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ బి. ప్రసాద్ గ్రామీణ వైద్యులకు ప్రాక్టికల్ డెమోలతో శిక్షణ అందించారు. గుండెపోటు సమయంలో సిపిఆర్ విధానం,రోడ్డు ప్రమాదాల్లో రక్తస్రావ నియంత్రణ,పాము కాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,స్ట్రోక్ మరియు ఫిట్స్ వచ్చినప్పుడు రోగిని ఎలా సంరక్షించాలి వంటి అంశాలపై ప్రత్యక్షంగా వివరించారు.కార్యక్రమంలో పలువురు గ్రామీణ వైద్యులు,రెడ్ క్రాస్ సభ్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణ అనంతరం పాల్గొన్న వారికి ధృవపత్రాలు అందజేశారు.



# వార్డుల పునర్విభజన ప్రక్రియ శాస్త్రీయబద్ధంగా లేదు : మాజీ ఎమ్మెల్యే ఆమంచి



**చీరాల, మే 24 (క్రైమ్ కౌంటర్):** చీరాల పురపాలక సంఘంలో జరుగుతున్న వార్డుల పునర్విభజన ప్రక్రియ శాస్త్రీయబద్ధంగా లేదని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆరోపించారు. వార్డుల పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆదివారం చీరాల మున్సిపల్ కమిషనర్ దానియల్ జోసఫ్‌కు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆయన లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ, మున్సిపాలిటీలో జనాభా ప్రాతిపదికన వార్డుల పునర్విభజన చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, వార్డుల సరిహద్దులను పకడ్బందీగా పరిగణనలోకి తీసుకుని విభజన చేయాల్సి ఉందన్నారు. అయితే ప్రస్తుత ప్రక్రియలో ఆ నిబంధనలు పాటించలేదని విమర్శించారు.అధికారులు విడుదల చేసిన ముసాయిదాలో ఆయా వార్డుల జనాభా, ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దుల వివరాలు స్పష్టంగా వెల్లడించలేదని ఆమంచి పేర్కొన్నారు. అశాస్త్రీయంగా చేపట్టిన ఈ పునర్విభజన ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తాము వార్డుల పునర్విభజనకు వ్యతిరేకం కాదని, ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి పారదర్శకంగా, ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేస్తూ శాస్త్రీయ పద్ధతిలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని మాత్రమే కోరుతున్నామని స్పష్టం చేశారు.

# విద్యార్థులారాసమాజ హితం, మార్పు మీతోనే సాధ్యం

## మాగులూరి భానుప్రకాష్ USA



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** మాగులూరి ఫౌండేషన్ – అవగాహన సదస్సులలో భాగంగా, గ్రామాలలో కాలేజి విద్యార్థులచే నిర్వహించబడుతున్నవేదికలపై విద్య, వైద్యం, పారిశుధ్యం, పర్యావరణం, పౌష్ఠిహాకారం, ప్రాణాంతక వ్యాధులు, సామాజిక భాద్యత తో కూడిన అంశాలపై విజ్ఞాన శాస్త్ర దృక్పధం, సాంకేతిక అంశాలు, సూచనలను అందించటం విద్యార్థుల సామాజిక భాద్యతను, వాస్తవాన్ని ప్రజా స్పందనను దగ్గరగా గ్రహించే అవకాశం కలుగుతుంది. నేటి విద్యార్థులకు కావలసింది మార్కుల చదువు కాదు, మానసిక పరిపక్వతను పెంచే చదువు. జీతాలు జీవితాలను నిలబెట్టే కాలం మారుతుంది.. ప్రతి విద్యార్థి తన వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని రాణించకపోతే రాబోయేకాలంలో ఉపాధి కష్టం. సాంకేతిక విప్లవం వల్ల చిన్న వయసులోనే దుష్ప్రభావాలు చూస్తున్నాం, తల్లి దండ్రుల, ఉపాధ్యాయుల నియంత్రణ తగ్గుతుంది. అందువలన ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులు సమాజాన్ని, తల్లిదండ్రుల ఆర్థిక బాధలు, పరిస్థితులను అర్థం చేసుకుంటూ క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకోవాలి, స్వీయ నియంత్రణతో పదిమందికి ఆదర్శంగా నిలవాలి. విద్యార్థులారా, రేపటి రోజు మీది, రేపటి సమాజం మీది. ఉన్నత ప్రమాణాల సమాజం విద్య, విజ్ఞానం, విద్యార్థుల మేధస్సుతోనే సాధ్యం..

# గిరిజన సమాఖ్య పల్నాడు జిల్లా కన్వీనర్ గా బి.శ్రీను నాయక్.



**క్రైమ్ కౌంటర్ నరసరావుపేట (ప్రతినిధి. జి.ఎం.కె. గాంధీ)–** ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య పల్నాడు జిల్లా కమిటీ ని సిపిఐ కార్యాలయంలో గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిన్న ఏర్పాటు చేయడం జరిగింది.పల్నాడు జిల్లా గిరిజన సమాఖ్య కన్వీనర్ గా బి.శ్రీను నాయక్ ను నియమించడం జరిగింది.9 మందిని కమిటీ సభ్యులుగా తీసుకోవడం జరిగింది. వారిలో కోయా శీను, వాకుడావతు శివుడు నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, రమావతు సురేష్ నాయక్, కేతావతు రంగనాయకులు,వాకుడావతు నాగేశ్వరరావు,సి.హెచ్ నాగరాజు,లక్ష్మా నాయక్,భూక్య నరసింహ నాయక్ లు ఉన్నారు.ఈ నియామకం పై పలువురు గిరిజన నాయకులు,సిపిఐ జిల్లా నాయకులు, ఆయా ప్రజా సంఘాల నాయకులు హర్ష వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో కన్వీనర్ గా ప్రకటించినందుకు గిరిజన సమాఖ్య రాష్ట్ర కమిటీ నాయకులకు,సిపిఐ జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గిరిజన సమాఖ్య బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గాల కమిటీలతోపాటు జిల్లా మహాసభ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు.

# ఎన్నారై భాను ప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాజిక బాధ్యత పై అవగాహన :



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్** : ఆదివారంపెదకూరపాడు గ్రామం (పంచాయితీ ఆఫీసు వద్ద)మన ప్రాంత విద్యార్థులు విద్య, వైద్యం, పారిశుధ్యం, పర్యావరణం, పౌష్ఠిహాకారం, ప్రాణాంతక వ్యాధులు, సామాజిక భాధ్యత పలు అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమం ఎన్నారై భాను ప్రకాష్ ఆధ్వర్యంలో మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు నిర్వహించారు.

తప్పకుండా మన విద్యార్థుల ప్రయత్నాన్ని అభినందిద్దాం అర్థం చేసుకొని ఆచరిద్దాం అని అన్నారు ఎన్నారై భాను. ఇటీవల పెదకూరపాడు మండలంలో టెన్త్ క్లాస్ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను భాను ఆధ్వర్యంలో నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్, గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి బుల్లిబాబు, యువగలం ఏటుకూరి సురేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు

# సైకిల్‌ను ఢీకొట్టిన బైక్.. వ్యక్తి దుర్మరణం



**వేటపాలెం మే 24 )క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్లపల్లి సమీపంలోని జాతీయ రహదారి--216పై ఆదివారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని వెనుక నుంచి వచ్చిన గ్లామర్ బైక్ ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. పొట్టి సుబ్బయ్యపాలెంకు చెందిన ధోనిపూడి రమేష్ (45) రొయ్యల చెరువుల వద్ద కూలీ పనులు ముగించుకుని సైకిల్‌పై ఇంటికి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన గ్లామర్ ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టడంతో రమేష్ తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతి చెందాడు.

అదే సమయంలో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి కూడా కిందపడటంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే వేటపాలెం పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. ఎస్సై జనార్దన్, సీఐ సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ధోనిపూడి రమేష్ ప్రస్తుతం తన కుమార్తె లక్ష్మి వద్ద నివసిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

---

పరిధిలోని లంబాడి తండా, జూపాడుబంగ్లా పీఎస్ పరిధిలోని తూడిచెర్ల, ఎన్.రాచర్ల పీఎస్ పరిధిలోని సీతమ్మ తండాలో పోలీసు బలగాలతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ అపరిచితులు, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు కానీ, 112, 100 నెంబర్లకు కానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పీఎస్‌లకు చెందిన సీఐలు, ఎస్ఐలు, పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రెహమాన్ కు నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నేతలు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామంలో అందరికి సుపరిచితుడు షేక్ రెహమాన్ ఆదివారం మృతి చెందారు విషయం తెలుసుకున్న పెదకూరపాడు మండల పార్టీ నేతలు రెహమాన్ పార్థివ దేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . అంత్యక్రియల నిమిత్తం నేతలంతా కలిసి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, జిల్లా పార్టీ మరియు సీనియర్ నాయకులు ఆర్తిమల్ల రమేష్, డిసి చైర్మన్ వడ్లమూడి అప్పారావు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంద్ర ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు గల్లా బాబురావు, జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్ గ్రామ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పెద్దవడుగూరులో నేడు మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**పెద్దవడుగూరు మే 24 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** తాడిపత్రి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, సీనియర్ నాయకులు శ్రీ జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను నేడు (సోమవారం) పెద్దవడుగూరు మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మే 25వ తేదీ ఉదయం సరిగ్గా 8:30 గంటలకు పెద్దవడుగూరులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కూటమి నాయకులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. కాబట్టి ఈ వేడుకల్లో పెద్దవడుగూరు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లకు చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులు మరియు జేసీ అభిమానులు, నియోజకవర్గ ప్రజలు అందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా విజయవంతం చేయాలని కూటమి ముఖ్య నాయకులు ఒక ఉమ్మడి ప్రకటనలో విజ్ఞప్తి చేశారు..

# గదు మరియు బంగారు వస్తువులు చోరీ..

## సంఘటన స్థలాన్నీ పరిశీలిస్తున్న గురజాల డి ఎస్ పి..





**క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ళ:**పిడుగురాళ్ళ మండలం అంజనిపురం గ్రామం లో గత రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వెనుక నుండి ఇంట్లోకి చొరబడి బీరువా పగలకొట్టి నగదు మరియు బంగారు వస్తువులను దుండగులు అపహరించినారు. బాధితులు పిడుగురాళ్ళ పోలీసు స్టేషన్ కి సమాచారం తెలిజేయగ వెంటనే నేరస్థలం కు వెళ్లి కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి తో పట్టణ ఎస్ ఐ లు పాల్గొన్నారు.

# సినిమా



## శోభన్ బాబు గురించి ఆ స్టార్ నటి అలా అనేసిందేంటి?

టాలీవుడ్ లో ది మోస్ట్ హ్యాండ్సమ్ హీరోల్లో శోభన్ బాబు ఒకరని చెప్పవచ్చు. అందుకే ఆయనకు అందాల నటుడు, సోగ్గాడు, అంధ్రా అందగాడు.. ఇలా చాలా పేర్లు, బిరుదులు ఉన్నాయి. కొన్ని సినిమాల్లో ఆయన హీరోయిన్ల కంటే అందంగా కనిపించారంటే అతిశయోక్తి కాదు. అందుకే సామాన్యులే కాదు సెలబ్రిటీలు కూడా శోభన్ బాబును లైక్ చేసేవారు. ఇక హీరోయిన్లు అయితే సోగ్గాడితో కలిసి నటించడానికి పోటీ పడేవారు. అలా సుమారు 35 ఏళ్ల తన సినిమా కెరీర్ లో దాదాపు 200 కు పైగా సినిమాల్లో నటించారు శోభన్ బాబు. అందులోనూ దాదాపు అన్నీ హీరో పాత్రలే. ఏవో రెండు మూడు సినిమాల్లో మాత్రమే సహాయక నటుడిగా కనిపించారు. సినిమాల సంగతి పక్కన పెడితే.. డబ్బు విషయంలో శోభన్ బాబు చాలా నిక్కచ్చిగా వ్యవహరించేవారు. సినిమాల్లో సంపాదించిన డబ్బునంతా రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టేవారు. ఈ క్రమంలోనే ఆయన భారీగా ఆస్తులు పోగేసినట్లు సమాచారం. అయితే డబ్బు విషయంలో శోభన్ బాబు చూపిన అతి జాగ్రత్త ఆయనకు కొంచెం చెడ్డ పేరు తీసుకొచ్చిందన్న ప్రచారం ఉంది. పెద్దగా డబ్బులు ఖర్చు పెట్టడని, దాన ధర్మాలు చేసేవారు కూడా కాదని కొంత మంది ఆయన గురించి తప్పుగా అర్థం చేసుకున్నారు.

అయితే శోభన్ బాబు గుప్త దానాలు చేశారని, అయితే వాటిని ఎక్కడా చెప్పుకోలేదని కృష్ణం రాజు లాంటి హీరోలు శోభన్ బాబును కొనియాడారు. అయితే సీనియర్ నటి రమాప్రభ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ శోభన్ బాబు గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ' సినిమా ఇండస్ట్రీలో ఒక్కొక్కరు ఒక్కోలా ఉంటారు. శోభన్ బాబు విషయానికి వస్తే.. చాలా పీనా సోడు, పక్కా బిజినెస్ మైండ్, నోరు తెరిస్తే డబ్బు గురించి తప్పితే వేరే విషయం మాట్లాడడు. ఎవరికీ రూపాయి ఇవ్వడు. తన తిండే తాను తినడు. తన బట్టలు తాను వేసుకోడు. ఆయన గురించి ఇంతకంటే ఏం చెప్పలేను' అని చెప్పుకొచ్చారు రమా ప్రభ.అయితే డబ్బు విషయంలో తన ఆలోచనలు, ప్రణాళికల గురించి ఓ ఇంటర్వ్యూలో శోభన్ బాబు ఇలా మాట్లాడారు. ' చాలా మంది నన్ను పిసినారి అంటున్నారు. ఎన్టీఆర్ ఓ మాట అంటుండేవారు. నా అభిమానులందరికి తలా ఒక్క రూపాయి ఇచ్చుకుంటూ వెళ్తే.. ఆతరువాత ఆ రూపాయి నేను అందరిని అడుక్కోవలసి వస్తుంది.. అని అనేవారు. అందుకే నేను అపాత్రదానం చేయను. అర్థం లేని చోట ఎక్కువ ఖర్చు పెట్టను. నన్ను నమ్ముకున్న 60 కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని నేను డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉంటాను. ఆ 60 కుటుంబాలకు నేను ఎంత చేశాను, ఏం చేశాను, ఎంత మంది నావల్ల చదువుకుంటున్నారు అనేది నేను ఎప్పుడు ఎక్కడా చెప్పలేదు. దానం చేసి చెప్పుకోవలసిన అవసరం కూడా లేదు. ఎవరు ఎన్ని అన్నా.. నేను ఏం చేశాను అన్నది నాకు తెలుసు' అని శోభన్ బాబు ఫుల్ క్లారిటీ ఇచ్చారు.



## పచ్చి మామిడి కాయతో ఆరోగ్యానికి పిచ్చి లాభాలు.



వేసవి రాగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది పండ్ల రాజైన మామిడి పండు. ఆ తియ్యని, రసవంతమైన రుచిని ఇష్టపడని వారుండరు. అయితే కేవలం పండు మాత్రమే కాదు.. పుల్లగా ఉండే పచ్చి మామిడికాయ కూడా ఈ సీజన్‌లో ఒక అమృతం లాంటిదనే చెప్పాలి. ఉగాది పచ్చడి నుండి నోరూరించే ఆవకాయ వరకు, ఘాటైన చట్నీల నుండి చల్లని ఆమ్ పన్నా వరకు పచ్చి మామిడికాయలను ప్రతి ఇంట్లో రకరకాలుగా వాడుతుంటారు. పచ్చి మామిడికాయ కేవలం నోటికి రుచిని అందించడమే కాదు.. ఎండ తీవ్రత నుండి మన శరీరాన్ని కాపాడే బోలెడన్ని పోషకాల గని అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్ ఎ, సి, కె, బి6 లతో పాటు ఫైబర్, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవిలో పచ్చి మామిడికాయను మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ఆ 6 అద్భుత ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

**జీర్ణక్రియకు అమృతం.. మలబద్ధకానికి చెక్**

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పచ్చి మామిడికాయలలో పీచుపదార్థం అత్యధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. వేసవిలో వేడి వల్ల వచ్చే మలబద్ధకం, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యలను నివారించడంలో పచ్చి మామిడికాయ ఒక దివ్యౌషధంగా పనిచేస్తుంది.

**నిగనిగలాడే చర్మం.. దృఢమైన జుట్టు**

పచ్చి మామిడిలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, జింక్, ఐరన్, విటమిన్ ఇ వంటి పోషకాలు మీ జుట్టుకు, చర్మానికి అద్భుతమైన పోషణను అందిస్తాయి. ఇందులోని విటమిన్ సి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మంపై ముడతలు పడకుండా గ్లో తెస్తుంది. అలాగే ఐరన్, జింక్ జుట్టు కుదుళ్లను బలపరిచి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

**గుండె ఆరోగ్యానికి శ్రీరామరక్ష**

పచ్చి మామిడికాయలలో శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడే పవర్‌ఫుల్ యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. అంతేకాకుండా వాటిలోని ఫైబర్, పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. తద్వారా మొత్తం గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

**డయాబెటిస్ ఉన్నవారికి కూడా సేఫ్**

పచ్చి మామిడికాయకు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. దీనివల్ల ఇది తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇందులో పీచుపదార్థం అధికంగా ఉండటం వల్ల, ఇది మధుమేహ రోగుల మెటబాలిజానికి ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఊరగాయల రూపంలో కాకుండా పచ్చి ముక్కలుగా లేదా పన్నా రూపంలో తీసుకోవడం మంచిది.

**డీహైడ్రేషన్, వడదెబ్బ నుండి రక్షణ**


ఎండల్లో తిరగడం వల్ల శరీరం లోని సోడియం క్లోరైడ్, స్వేదం రూపంలో బయటకు పోయి నీరసం వస్తుంది. పచ్చి మామిడికాయను కొద్దిగా ఉప్పు చల్లుకుని తినడం వల్ల లేదా దాని జ్యూస్ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ఇది వడదెబ్బ తగలకుండా బాడీని చల్లబరుస్తుంది.

**లివర్, గాల్ బ్లాడర్ క్లీనింగ్**

పచ్చి మామిడి ముక్కలను నమలడం వల్ల లాలాజలం, పిత రసం ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, ప్రేగులలో బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లను అరికట్టడానికి ఎంతగానో తోడ్పడుతుంది.

పచ్చి మామిడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దీనిని అతిగా తినకూడదు. ముఖ్యంగా కాయ కోసినప్పుడు వచ్చే జిగురు నోటికి లేదా పెదవులకు అంటకుండా జాగ్రత్తపడాలి, లేదంటే బొబ్బలు వచ్చే అవకాశం ఉంది.

## బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి



మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరో ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి, నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది. ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

## యార్కర్ కింగ్ కెరీర్‌లోనే చెత్త సీజన్..

ముంబై ఇండియన్స్ వెన్నుముక, ప్రపంచ స్థాయి మేటి ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఐపీఎల్ 2026 సీజన్ ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఈ ఏడాది లీగ్ దశలో ఘోరంగా విఫలమైన బుమ్రా, తన కెరీర్‌లోనే అత్యంత పేలవమైన ప్రదర్శనను నమోదు చేశాడు. 2015 తర్వాత అతను ఈ స్థాయిలో వికెట్లు తీయలేక ఇబ్బంది పడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తాము మొదట బౌలింగ్ చేస్తున్నట్లు ప్రకటిస్తూ, బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పించినట్లు తెలిపాడు. బుమ్రా స్థానంలో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చాడు. కాగా, ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఈ మ్యాచ్‌లో విజయం అత్యంత కీలకంగా మారింది. ఇప్పటికే పాయింట్ల పట్టికలో అగ్రస్థానాల్లో నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు మే 26న క్వాలిఫయర్ 1లో తలపడనుండగా, మూడో స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మే 27న ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది.ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ సాధించిన విజయాల్లో బుమ్రా పాత్ర అసాధారణమైనది. 2013లో అరంగేట్రం చేసినప్పటి నుంచి 158 మ్యాచుల్లో 187 వికెట్లు పడగొట్టి లీగ్‌లోనే అత్యుత్తమ బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. కానీ ఈ 19వ సీజన్ మాత్రం అతనికి ఏమాత్రం కలిసిరాలేదు. ఈ సీజన్లో తాను ఆడిన మొదటి 6 మ్యాచుల్లో బుమ్రా ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. మొత్తం 13 మ్యాచుల్లో కేవలం 4 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగాడు. అతని పరుగుల నియంత్రణ రేటు 8.36 గా బాగున్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. అతని బౌలింగ్ సగటు




కూడా 102.50 కి పడిపోయింది. గతంలో 2013, 2014, 2015 సీజన్లలో మాత్రమే బుమ్రా సింగిల్ డిజిట్ వికెట్లకు పరిమితమయ్యాడు. ఆ తర్వాత ప్రతి సీజన్లోనూ కనీసం 15 కి పైగా వికెట్లు తీస్తూ వచ్చాడు. ముఖ్యంగా 2020లో 27 వికెట్లు తీసి ముంబైకి ఐదోసారి ట్రోఫీని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. బుమ్రా ఫామ్ కోల్పోవడం వెనుక ఉన్న కారణాలను ముంబై ఇండియన్స్ ప్రధాన కోచ్ మహేల జయవర్ధనే విశ్లేషించారు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ 2026 టోర్నమెంట్‌లో బుమ్రా చిన్న చిన్న శారీరక ఇబ్బందులతో ఆడాడని, ఆ ప్రభావం ఐపీఎల్‌పై పడిందని పేర్కొన్నారు. ప్రపంచకప్ ఒత్తిడి, శారీరక అలసట కారణంగానే అతను తన పాత లయను అందుకోలేకపోయాడు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం



APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 173 సోమవారం 25- 05 - 2026 పేజిలు : 4 వెల. 2



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## వేసవికాలం నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి... ఎస్ఐ సూరెడ్డి రాజేష్...




క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...ఎండల వల్ల రాత్రిపూట ఆరుబయట నిద్రించే అలవాటు ఉన్నవారు, తమ ఇంటికి ఖచ్చితంగా తాళాలు వేసుకుని జాగ్రత్తగా ఉండాలి...

ఏదైనా పని మీద ఊరికి వెళ్లేటప్పుడు వరండాలలో లైట్లు ఆపి వెళ్ళాలి...

విలువైన బంగారు మరియు వెండి ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా, బ్యాంకులలోని సేఫ్ లాకర్లలో భద్రపరుచుకోవడం మంచిది..

అవకాశం ఉన్నవారు తమ ఇళ్లకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలి..

ఎవరైనా వేరే గ్రామాలకు లేదా దూరప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఆ సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌లో తెలియజేస్తే, మీ ఇంటిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచుతారు...

గ్రామంలోకి ఎవరైనా అనుమానాస్పద లేదా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి...

గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా పోలీసులకు తెలియజేయండి...

సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయి.

వేసవి సెలవుల కారణంగా పిల్లలు చెరువులు, వాగులు, మరియు బావులకు ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి...

అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లకు భయపడి మీ వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ...




క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.... మార్కాపురం కలెక్టరేట్లో ఈ నెల25వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారు లకు అందజేయా లన్నారు. అదే విధంగా 1100 నెంబర్ కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతో పాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చు అన్నారు. అలాగే అర్జీదారులు ఎవవనెశీయిఎ. ూజూ. +శీఙ. ×అ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆమె కోరారు జిల్లా పౌర సంబంధాల అధికారి మార్కాపురం వారిచే జారిచేయడమైనది...








## నిర్లక్ష్యానికి నిలువటద్దం... పొదిలి మున్సిపాలిటీ... ఎమ్మెల్యే ఆదేశాలు సైతం బేఖతారు..

క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....నాయకులు స్పందించి ముందుకొచ్చిన సహకరించని మున్సిపల్ యంత్రాంగం..

20 రొజులుగా నీటి కొసం పడిగాపులు...

సాగర్ నీరు రాక, డిప్ బొర్ పనిచేయక...

పొదిలి పట్టణంలోని మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యపు పనితీరుకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

స్థానిక తాలుకాఫీసు వీదిలో డిప్ బొర్ పైపులు చిల్లులుపడి నీరు వృదాగా పొతుండటంతో సిబ్బంది ఆవీదికి నీటిని నిలుపుదల చేశారు.

గత 20 రొజులుగా పడుతున్న నీటి ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి స్దానిక టిడిపి బుత్ కన్వినర్ కారంశెట్టి కిషోర్ తీసుకెళ్ళి ప్రజాదర్బర్ లో వెళ్ళడించారు.

తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నీటి సమస్యను తీర్చాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకొని అధికారులు స్దానిక టిడిపి ప్రజాప్రతినిధి ముందుకొచ్చి మరమత్తుల ఖర్చుసైతం నేనే భరాయిస్తానని భరొసా ఇచ్చిన మున్సిపల్ సిబ్బంది స్పందించక పొవడం విచారకరమణి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత 20 రొజులుగా డిప్ బొర్ పనిచేయక పొవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగొలు చేసి అవసరాలు తీర్చుకుంటున్నారు. అటు సాగర్ నీరు రాక,ఇటు డిప్ బొర్ పనిచేయక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దనిద్ర వీడకపొతే ప్రభుత్వ యంత్రంగం అభాసుపాలైయ్యే ప్రమాదం దగ్గరలోనే ఉంది. అధికారులు స్పందించి తక్షణమే నీటి సమస్యను తొలగించాలని స్దానికులు కొరుతున్నారు.




క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....ఈరోజు యర్రగొండపాలెం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముఖ్య నాయకులు, కార్యకర్తల కోలాహలంతో సందడిగా మారింది. ఎర్రగొండపాలెం మండలం వీరభద్రపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల శ్రీను , ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.గౌరవ శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ , సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బత్తుల శ్రీను కి ఎమ్మెల్యే , వైఎస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ నాయకత్వంపై ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మండల వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు....

## పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి! వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్





క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూర్ టౌన్ ,మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పొగాకు వేలంకేంద్రంను సందర్శనచేయనున్నారు.

కందుకూరునియోజకవర్గంలోని పొగాకు సాగుచేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు తీసుకువచ్చిన బేళ్లను మంచి రేటు కొనుగోలు చేయాలని కోరుతూ పామూరు రోడ్ లోని 27వ వేలం పొగాకు వేలం కేంద్రాన్ని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సందర్శించనున్నారు. పొగాకు బేళ్ళు కొనుగోలు లేక రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారయ్యింది వేలం కేంద్రానికి వ్యయ ప్రయాసలకోర్చి రైతు పొగాకు బేళ్లను తీసుకువెళ్లిన గిట్టుబాటు ధర లేక వచ్చిందే ఆదాయమని తెగనమ్ముకోవాల్సి వస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేలంలో జోక్యం చేసుకొని మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు బేళ్లను కొనుగోలు చేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి. రేపు ఉదయం జరిగే పొగాకు వేలం కేంద్ర సందర్శనను పార్టీ ప్రజాప్రతినిధులు నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా వైసిపి నాయకులు కోరారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా..... కంభం మండలం కంభం పట్టణంలోని తెలుగు వీధిలో ఈరోజు ఆదివారం తెల్లవారుజామున కంభం సర్కిల్ సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో కంభం మండలం ఎస్సై శివకృష్ణారెడ్డి, అర్ధవీడు మండలం ఎస్సై నాంచారయ్య, బేస్తవారిపేట మండలం ఎస్సై రవీంద్రారెడ్డి లు తమ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీలు చేపట్టి అనుమానిత వ్యక్తులు, మాదక ద్రవ్యాల అనుమానం మరియు వాహనాలను పరిశీలించారు. నేరాల నియంత్రణ, డ్రగ్స్ అరికట్టడం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ సెర్చ్ నిర్వహించినట్లు కంభం సబ్ డివిజన్ సర్కిల్ సిఐ మల్లికార్జున తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు, శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులు మరియు మాదక ద్రవ్యాల సరఫరా ముఠాల సమాచారం వెంటనే అందించాలని సూచించారు.....

# గుంటూరు రైల్వే స్టేషన్ లో గుర్తుతెలియని మృతదేహం కలకలం

**క్రైమ్ కౌంటర్ న్యూస్...** గుంటూరు రైల్వే స్టేషన్ లో నీ 8 వ నెంబర్ ప్లాట్ ఫామ్ పై శనివారం సాయంత్రం గుర్తు తెలియని మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు సుమారు 35 40 ఏళ్ల మధ్య లో ఉన్న మృతుడి జాతిపై ఎన్ లవ్ ఎస్ అని పచ్చబొట్టు ఉంది తెలుపు రంగు షర్టు ధరించి ఉన్న మృతదేహం ని పోస్టుమార్టం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు మృతదేహం మృతుడి వివరాలు తెలిసినవారు 924758571 9 నెంబర్ కి సంప్రదించవలసిందిగా పోలీసులు కోరుచున్నారు.....

# కరెంటుస్తంభాన్నిఢీవ్యక్తిమృతి



**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,** మండలములోని భీమవరం లో ఓళ్లపాలెం ఎస్టీ కాలనీకి చెందిన ఓ వ్యక్తి మద్యం మత్తులో భీమవరం చెరువు ఎదురుగా ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొని మృతి చెందిన ఘటన స్థానికంగా ఆదివారం విషాదం నింపింది. వివరాల్లోకి వెళితే, ఓళ్లపాలెం ఎస్టీ కాలనీకి చెందిన వ్యక్తి భీమవరం ఎస్టీ కాలనీలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. అక్కడ కొలుపుల కార్యక్రమం జరుగుతుండగా అతను మద్యం సేవించాడు. అనంతరం కంట్రోల్ తప్పి వాహనంతో వెళుతూ భీమవరం చెరువు ఎదురుగా ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టాడు.

ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చక్కాగా తీర్చిదిద్దబడి..

**క్రైం కౌంటర్ న్యూస్,మే 24:** మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ కె.బెడ్డగుడ గ్రామంలో ఉన్న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల రూపురేఖలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అందంగా తయారైంది. దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ సహకారంతో భవనాల ఆధునికీకరణ, మౌలిక వసతులు కల్పించారు.

కె.బెడ్డగుడ ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు 37 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. అయితే ఈ పాఠశాల అరకొర వసతులతో అధ్వానంగా ఉండేది. పాఠశాల ప్రాంగణంలో మరో భవనం అసంపూర్తిగా ఉండేది. మరుగుదొడ్లు, నీటి సదుపాయం లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. ప్రహరీ గోడకు బదులు కర్రలతో దడి కట్టి ఉండేది. ఈ పాఠశాల దుస్థితిని శారదా ట్రస్టు నిర్వాహకులు దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆ కంపెనీ జనరల్ మేనేజర్ వై.ఎస్.కోటేశ్వరరావు, డిప్యూటీ మేనేజర్ పి.జగదీశ్, మేనేజర్ డి.సురేశ్‌కుమార్ ఆ పాఠశాలను ఆరు నెలల క్రితం సందర్శించారు. ఈ విషయాన్ని దివీస్ ఫార్మా కంపెనీ సీఎండీ డాక్టర్ మురళి కె.దివి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి పాఠశాల ఆధునికీకరణకు సుమారు రూ.24.73 లక్షలు ఇచ్చారు. ఈ నిధులతో పాఠశాల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. ప్రస్తుతం భవనాల ఆధునికీకరణతో పాటు పక్కన అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేశారు. పిల్లలు ఆడుకునేందుకు ప్లే పార్కు, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు. తరగతి గదుల్లో అక్షరమాల, బొమ్మలను వేయించారు. పాఠశాల పునఃప్రారంభం నాటికి పూర్తి స్థాయిలో భవనాలు అందుబాటులోకి రానున్నాయి. కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా పాఠశాల తయారుకావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# రామాలయం 16 రోజుల పండుగ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....** గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలం సత్యవోలు గ్రామంలో రామాలయం 16 రోజుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు...



# పెరుగుతున్న రోడ్డు ప్రమాద మరణాలు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 24:** ప్రమాదం జరిగిన మొదటి గంటను వైద్య పరిభాషలో గోల్డెన్ అవర్ అంటారు. ఆ గంటలో అత్యవసర చికిత్స అందితే 25 శాతం బాధితుల ప్రాణాలు నిలుస్తాయని వైద్యులే చెబుతారు. సాధారణంగా రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు ఈ తరహా వైద్యసేవలు ట్రామా సెంటర్‌లో లభిస్తాయి. మన జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో ఈ సెంటర్ లేకపోవడం బాధాకరం. ఫలితంగా ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.మదనపల్లెలోని జిల్లా ప్రభుత్వాస్పత్రి స్థాయి పెరిగినా అత్యవసర సేవలకొచ్చేసరికి పెదవివిరుపే. ఇక్కడ ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాద మరణాలను అరికట్టవచ్చుంటూ ఆస్పత్రి అధికారులు పంపుతున్న ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దీంతో పడమట ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రుల్లో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పెద్దాస్పత్రులకు తరలించేలోపే మృత్యువాతపడుతున్నారు. జిల్లా ఆస్పత్రిలో ఆర్థో కేసులన్నీ రెఫర్ చేసేస్తున్నారు. వైద్యులు అందుబాటులో ఉన్నా ప్రత్యేక పరికరాలు లేవు. ఈ నేపథ్యంలో వచ్చిన కేసులు వచ్చినట్టే క్యాజువాలిటీ నుంచి రెఫర్ చేసేస్తున్నారు.

ప్రమాదాల జోరు

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో జిల్లా ఐదో స్థానంలో ఉంది. జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారుల్లో బ్లాక్ స్పాట్లు, ఘాట్ రోడ్లు, ప్రమాదకర మలుపులు, యాక్సిడెంట్ జోన్లు ఎక్కువే. అందువల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన అత్యవసర చికిత్స అందించాలంటే ట్రామాకేర్ సెంటర్ అవసరం. ఈ సెంటర్ లేని కారణంగా బాధితులు చివరి క్షణంలో ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తోంది. మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతోపాటు కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుంచి రోడ్డు ప్రమాద బాధితులు ఇక్కడి జిల్లా ఆస్పత్రికి వస్తుంటారు. ముఖ్యంగా అమ్మచెరువుమిట్ట, తానామిట్ట, కూనీతోపు, కాశీరావుపేట, సుగాలిమిట్ట, చెంబకూరు రోడ్డు, మదనపల్లె బైష?స రోడ్డు, పుంగనూరు రోడ్డు, నిమ్మనపల్లెరోడ్డు, ఎద్దులవారిపల్లెమిట్ట తదితర ప్రాంతాల్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ జరిగే రోడ్డు ప్రమాద బాధితులను 108 వాహనాల్లో నేరుగా జిల్లా ప్రభుత్వాస్పత్రికి తీసుకొస్తుంటారు.

పెద్దాస్పత్రులకు రెఫర్

జిల్లా ఆస్పత్రికి ప్రమాద బాధితులను తీసుకువచ్చాక ట్రామా కేర్ లేదని తెలియగానే నీరుగారిపోవాల్సి వస్తోంది. కాళ్లుచేతులు, శరీర భాగాల్లోని ఎముకలు విరిగి, తలకు బలమైన గాయాలైన కేసులను తిరుపతి, బెంగళూరు ఆస్పత్రులకు తరలించాల్సి వస్తోంది సిటీ స్కాన్ వంటి అత్యాధునిక పరికరాలు కూడా అందుబాటులో లేవు. డాక్టర్లు ఉన్నా పరికరాలు లేక ఆర్థో శస్త్రచికిత్సలు జరగడం లేదు. అధికారులు స్పందించి ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్రతిపాదనలు పంపుతున్నాం..

జిల్లా ఆస్పత్రిలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు కోసం పదేపదే ప్రతిపాదనలు పంపుతున్నాం. అన్ని ప్రాంతాలకు మదనపల్లె కేంద్ర బిందువు. ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా క్షతగాత్రులను నేరుగా ఇక్కడికే తరలిస్తారు. ఇక్కడ ట్రామాకేర్ సెంటర్ అందుబాటులో లేకపోవడంతో మరణాలు సంభవిస్తున్నాయి. ఈ సమస్యను మరోసారి ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తాం.



# బరువు.. గ్యారెంటీ కరువు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 24:** తూనికలు, కొలతల్లో తేడాల గురించి నిరంతరం చెప్పుకోవడమే కాని సమస్య పరిష్కారం కావడం లేదు. వ్యాపారులు తక్కువ బరువు తూచి పూర్తి బరువుగా నమ్మించడం నిరంతరం జరుగుతూనే ఉంది. మార్కెట్ నుంచి సాధారణ దుకాణాల వరకూ ఎందరో వినియోగదారులు నిత్యం మోసపోతున్నారు. అధికారులు మొక్కుబడి తనిఖీలు చేయడం.. ఫిర్యాదు వస్తేనే కదలడంతో ఈ పరిస్థితి మారడం లేదు. ఒకవేళ గుర్తించినా ఫైన్ వేసి వదిలేస్తున్నారు. ఫైన్ వేసేది ఎప్పుడో కదా అని వ్యాపారులు లైట్ తీసుకుంటున్నారు.

– జిల్లా కేంద్రానికి చెందిన వెంకటరావు ఆర్అండ్‌బీ రైతుబజార్ వద్ద చేపల మార్కెట్‌లో రెండు కిలోల రొయ్యలు తీసుకున్నాడు. బరువు తక్కువగా ఉందని అనుమానం కలిగి ఇంటివద్దనున్న ఓ కిరాణ షాపులో మళ్లీ తూకం వేశాడు. 1700 గ్రాములే తూగింది. అంటే 300 గ్రాములు తగ్గింది. మోసపోయానని తెలుసుకుని చేసేది లేక మిన్నకుంటిపోయాడు.

– గాజులరేగకు చెందిన వరలక్ష్మి గంటస్తంభం వద్దనున్న ఓ షాపువద్ద మూడు కిలోల మామిడి పండ్లు తీసుకుంది. బరువుపై అనుమానం కలిగిన ఆమె మరోచోట తూకం వేసి చూసింది. 2600 గ్రాముల బరువు తూగింది. అంటే 400 గ్రాములు తగ్గింది.జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తులు, నిత్యావసరాల క్రయ, విక్రయాల్లో మోసాలు తగ్గడం లేదు. అధికారులు తనిఖీలు చేస్తున్నారే తప్ప కఠిన చర్యలకు దిగకపోవడంతో తూనికలు, కొలతల్లో మోసాలు నియంత్రణలోకి రావడం లేదు. వ్యాపారులు కాటాలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లను ఏడాదికోసారి.. మాన్యువల్స్ కాటాలను రెండేళ్లకోసారి రెన్యూవల్ చేసుకోవాలి. కానీ జిల్లాలో ఈ ప్రక్రియ సక్రమంగా జరగడం లేదు. అటు ఆ శాఖకు సిబ్బంది కొరత వెంటాడుతోంది. జిల్లాలో విజయనగరం, బొబ్బిలిలో ఆ శాఖకు కార్యాలయాలున్నాయి కానీ విజయనగరంలో మాత్రమే ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. బొబ్బిలిలో కార్యాలయంలో ఏడు నెలలుగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 656 కేసులు నమోదుచేసినట్టు అధికారులు చెబుతున్నారు. వ్యాపారుల నుంచి రూ.17.62 లక్షల అపరాధరుసుం వసూలు చేశారు. తూనికల యంత్రాల సీళ్లకు సంబంధించి మరో రూ.18.20 లక్షలు వసూలు చేశారు.

యథేచ్ఛగా ట్యాంపరింగ్..

ఎలక్ట్రికల్ వేయింగ్ మిషన్లను ట్యాంపరింగ్ చేసి నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. పెట్రోల్ బంకుల్లో ఈ తరహా ఘటనలు కోకొల్లలు. బంకుల యాజమాన్యాలు లీటరు పెట్రోల్ వద్ద 100, 200 వరకూ మిల్లీ లీటర్లు పక్కదారి పట్టిస్తున్నారు. బంకుల వద్ద కనీస నిబంధనలు పాటించడం లేదు. ఏరోజుకారోజు బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ ధరలను ప్రదర్శించాలి. ఇది ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. నిత్యం పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో వినియోగదారులు కూడా పట్టించుకోవడం లేదు. ఇటు గృహ నిర్మాణ సామగ్రి అమ్మకాల్లో కూడా మోసాలు జరుగుతున్నాయి. 25 కేజీల సిమెంట్ బస్తా వద్ద కేజీ, కేజీన్నర తరుగు వస్తోంది. కంపెనీలు నిబంధనలు పాటిస్తున్నా కొంతమంది దళారులు బస్తాల్లో సిమెంట్ తీసి రీ ప్యాకింగ్ చేస్తున్నారు. ఇనుము కేజీలెక్క విక్రయించాల్సి ఉన్నా జిల్లాలో చాలామంది వ్యాపారులు విడి పరికరాల కింద అమ్ముతున్నారు. వంట గ్యాస్‌లో కూడా మోసం పెరుగుతోంది. కొన్ని ఏజెన్సీలు ప్రభుత్వం ఇచ్చే ఇన్సెంటివ్ కాకుండా డెలివరీ చార్జీల పేరిట అదనంగా వసూలు చేస్తున్నారు.

నిత్యావసరాలు, ఆహార పదార్థాల గురించి చెప్పనక్కర్లేదు. నాణ్యతలోను, తూనికల్లోనూ మోసమే కనిపిస్తోంది. కిరాణా దుకాణాల నుంచి పెద్ద షాపింగ్ మాల్స్ వరకూ కాటా ట్యాంపరింగ్ చేసి విక్రయిస్తున్నారు. కిలో దగ్గర 200 గ్రాముల వరకూ తగ్గించి అమ్ముతున్నారు. కొన్నింటికి ప్రామాణిక ముద్రతో విక్రయించాల్సి ఉన్నా ఇష్టారాజ్యంగా లూజు విక్రయాలు చేస్తున్నారు. వంట నూనెలో కూడా కల్తీ జరుగుతోంది. ప్రధానంగా వారపు సంతల్లో తూనిక రాళ్లతో విక్రయిస్తున్నారు. ఈ మోసాలపై తూనికలు కొలతల శాఖ ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

మోసం గుర్తిస్తే ఫిర్యాదు చేయాలి

ఎక్కడైనా మోసాలకు పాల్పడితే వెంటనే ఫిర్యాదుచేయాలి. తూనికలు, కొలతలపై ప్రత్యేకంగా దృష్టిసారించాం. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపడుతున్నాం. వ్యాపార సంస్థలు నిర్ణీత ప్రమాణాలు పాటించాలి. లేకుంటే చర్యలు తప్పవు. సిబ్బంది కొరత ఉన్నా ఉన్నంతలో తనిఖీలు చేపడుతున్నాం.

# కువైట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**క్రైం కౌంటర్ న్యూస్,మే 24:** ఎన్నారై టీడీపీ అధ్వర్యంలో కువైట్‌లో ఆదివారం ఎన్టీఆర్ 104వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కువైట్ దేశంలోని పర్వానియాలో సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్, టీడీపీ యూత్ కువైట్ అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌ఖాన్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హాజరయ్యారు. టీడీపీ కోసం నిరంతరం పనిచేస్తున్న ఎన్నారై అభిమానులను అభినందించారు.

## నాణ్యత లోపం ల్లనే శిథిలమైన ఇళ్లు

క్రైం కౌంటర్ న్యూస్ మే 24: గ్రామం ముంపునకు గురైతే పునరావాసం కల్పిస్తాం. సకల సౌకర్యాలతో ఇళ్లు కట్టిస్తాం. భూములు ఇస్తాం. ఇవీ కళింగదళ్ రిజర్వాయర్ నిర్మాణం సమయంలో ముంపునకు గురైన కురడాలు గ్రామస్థులకు నాటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు. కానీ ఆ హామీలన్నీ నీటిలో కలిసి పోయాయి. కళింగదళ్ రిజర్వాయర్ గర్భంలో ఉన్న కురడాలు గ్రామాన్ని ఖాళీ చేయించి రిజర్వాయర్ కిందభాగంలోని మెట్టు ప్రాంతానికి తరలించారు. తమ భూములు బాగుపడతాయనే ఆశయంతో రిజర్వాయర్ నిర్మాణానికి ఏ మాత్రం గ్రామస్థులు అడ్డుచెప్పలేదు. దీంతో ప్రభుత్వం సుమారు 22 ఇళ్ల నిర్మాణానికి అనుమతించింది. అధికారులు ఒక కాంట్రాక్టర్ ఇళ్ల నిర్మాణ పనులు అప్పగించారు. అక్కడే అమాయకులైన గిరిజనులు మోసపోయారు. ఆ ఇళ్ల నాణ్యతాలోపం రెండేళ్లు దాటిన తరువాత తెలిసింది. చిన్నపాటి వర్షానికే నీరుకారి.. కనీసం నివసించేందుకు యోగ్యత లేకపోవడంతో నాలుగేళ్లకే పూర్తిగా ఇళ్లు ఖాళీ చేసి పూరిగుడిసెల్లో నివాసముంటున్నారు. నేటికి 38 ఏళ్లు అయినా.. తమకు నాణ్యమైన పక్కా ఇళు నిర్మించడం లేదని నిర్వాసిత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా.. తమ ఇళ్ల రాతలు మారడం లేదని వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ, వైసీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలు వీరి ఇళ్లలో మార్పులు తీసుకురాలేదు. గతంలో కనీసం కాలనీలు మంజూరు చేస్తే ఈ ఇళ్లకు మరమ్మతులు చేపట్టి ఎలాగోలా నివాసం ఉంటామన్నా.. కనీసం అధికారులు పట్టించుకోలేదని పలువురు గిరిజనులు వాపోతున్నారు. ఇది పునరావాస కాలనీ కనుక వీటిపై ఎలాంటి ఇళ్లు ఇవ్వమని గతంలో అధికారులు చెప్పారు. దీంతోపాటు పునరావాస లబ్ధిదారులకు ఇందిరమ్మ కాలనీలకు అనర్హులని తేల్చిచెప్పడంతో వారంతా ఆందోళన చెందారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో తమకు న్యాయం చేయాలని వారంతా కోరుతున్నారు.

ఎమ్మెల్యే ఆదుకోవాలి

ప్రభుత్వాన్ని నమ్ముకున్నాక అధికారులు తీవ్రంగా మోసం చేశారు. నేరుగా లబ్ధిదారులకే డబ్బులు అందజేస్తే సరిపోయేది. కానీ కాంట్రాక్టర్‌కు ఇంటి నిర్మాణం బాధ్యత అప్పగించటంతో తీవ్రంగా నష్టపోయాం. కనీసం ఏడాది కూడా ఆ ఇళ్లలో నివసించలేదు. ఇప్పటికీ ప్రభుత్వ సహాయం లేక నిరసించిపోయాం. ఎమ్మెల్యే శిరీష దీనిపై ప్రత్యేక దృష్టి సారించి మమ్మల్ని ఆదుకోవాలి..

– కైలాస్, పునరావాస లబ్ధిదారుడు, కురడాలు

తుఫాన్ సమయంలో ఇక్కట్లు..

తుఫాన్‌ల సమయంతోపాటు భారీవర్షాలకు గ్రామం మొత్తం ముంపునకు గురై గిరిజనుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత తుఫాన్‌ల సమయంలో. రెండు ఇళ్లు కూలిపోయాయి. ఆ సమయంలో గ్రామస్థులంతా బుడార్సింగి పాఠశాల భవనంలో తలదాచుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కాలనీలు మంజూరు చేస్తాం.. చేయూతనందిస్తామని ప్రకటించారే తప్ప గిరిజనులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు.

## కాంట్రాక్టర్లకు జీవీఎంసీ యూనియన్ నేత హుకుం

క్రైం కౌంటర్ న్యూస్ మే 24: జీవీఎంసీ కాంట్రాక్టర్ల సంఘంలో ఒక నాయకుడి వ్యవహారశైలి తీవ్రవివాదాస్పదమవుతోంది. జీవీఎంసీ అభివృద్ధి పనులకు టెండర్లు వేయవద్దని, లాటరీ విధానంలో కాంట్రాక్టర్లకు వర్కులు కేటాయించిన సదరు నేత ఇప్పుడు కమీషన్‌లు ఇవ్వాలని హుకుం జారీచేస్తున్నారు. లాటరీ విధానంలో పనులను అనుమతించేందుకు అధికారులకు డబ్బులు ఖర్చుపెట్టానని, తక్షణం యూనియన్‌కు చెల్లించాలని మెసేజ్‌లు చేస్తున్నారు. కమీషన్ ఇవ్వకపోతే ఇబ్బందిపడేలా చేస్తానని హెచ్చరించడం చర్చనీయాంశమవుతోంది.

జీవీఎంసీ పరిధిలో సుమారు 430 మంది వరకు కాంట్రాక్టర్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారిలో 250 మంది నిరంతరం ఏదో ఒక అభివృద్ధి పనిచేస్తుంటారు. జీవీఎంసీ ఏదైనా అభివృద్ధిపని చేయాలనుకుంటే ఈ–ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్లు పిలుస్తుంది. అర్హులైన కాంట్రాక్టర్లు బిడ్‌లు దాఖలు చేస్తే ఎవరు ఎక్కువ లెస్‌కు వేస్తే వారికి టెండర్‌ను ఖరారుచేసి అగ్రిమెంట్ చేసుకుంటారు. దీనివల్ల జీవీఎంసీకి లెస్‌లరూపంలో డబ్బు ఆదా అవడంతోపాటు ఎక్కువ లెస్‌కు టెండర్ వేసినవారికి పారదర్శకంగా పనులు దక్కుతాయి.

ఆ నేతదే హవా

జీవీఎంసీ కాంట్రాక్టర్ల సంఘంలో మొదటిసారి పదవి దక్కించుకున్న ఒకరు ఇంజనీరింగ్, ఫైనాన్స్ విభాగంలోని ముఖ్య అధికారులను గుప్పిట్లో పెట్టుకుని, తాజాగా కాంట్రాక్టర్లను తన అదుపాజ్ఞలో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందులో భాగంగానే టెండర్లలో ఎవరికివారు బిడ్‌లు వేయవద్దని, అందరూ ఏకాభిప్రాయంతో లాటరీ ద్వారా పనులు పంచుకుంటే అధిక లాభాలు వస్తాయని హితబోధ చేశారు. లాటరీలో ఎంపికైన వ్యక్తి మాత్రమే ఒకటి, రెండు శాతం మించకుండా లెస్‌కు బిడ్ చేసి, మరొకరు, లేదా ఇద్దరితో మరింత తక్కువ లెస్‌కు బిడ్ వేసి అనుకున్న వ్యక్తికే టెండరు దక్కేలా చేయడం ప్రారంభించారు. అయితే సదరు నేత తన బంధువులు, అస్మదీయులైన వారికి మంచి పనులు దక్కేలా చేస్తున్నారంటూ కొందరు కాంట్రాక్టర్లు బహిరంగంగానే ఆరోపించడంతో పాటు లాటరీ విధానానికి తాము వ్యతిరేకమని ప్రకటించారు. అలాంటివారిని తన చెప్పుచేతల్లో ఉన్న ఇంజనీరింగ్, ఫైనాన్స్ విభాగంలోని కీలక అధికారుల ద్వారా బెదిరించి తన దారికి తెచ్చుకున్నారు.

కమీషన్ కోసం ఒత్తిడి

ఇదిలావుండగా ఇప్పటివరకు లాటరీద్వారా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు రెండుశాతం చొప్పున యూనియన్‌కు కట్టాల్సిందేనంటూ గ్రూపులో సదరునేత మెసేజ్ పెట్టడంతో కాంట్రాక్టర్లు అవాక్కవుతున్నారు. వర్కులను లాటరీద్వారా పంచుకోవడానికి సహకరించిన ఇంజనీరింగ్ అధికారులకు తాను ఇప్పటికే రూ.లక్షల్లో ఖర్చుపెట్టానని, ఆ మొత్తాన్ని యూనియన్ ఖాతానుంచి నుంచి వాడేసినందున, కాంట్రాక్టర్లంతా తాము తీసుకున్న పనుల మొత్తంలో రెండుశాతం చొప్పున యూనియన్‌కు చెల్లించాలని హుకుం జారీచేయడం చర్చనీయాంశంగా మారింది. తన పరపతి పెంచుకోవడం కోసం అధికారులకు డబ్బులు ఇస్తే, వాటిని కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా రెండుశాతం ఇవ్వకపోతే వారికి తర్వాత పనులు రాకుండా, బిల్లులు నమోదు చేయకుండా ఇంజనీరింగ్ అధికారులు, ఎంబుక్ రికార్డింగ్, జనరల్ ఓచర్ వచ్చిన బిల్లులకు చెక్‌లు రాయకుండా అకౌంట్స్ విభాగం అధికారులతో ఇబ్బందులకు గురిచేస్తానని బెదిరిస్తున్నారని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

## కనీస సౌకర్యాలు లేక ఉపాధి హామీ కూలీల ఇక్కట్లు

క్రైం కౌంటర్ న్యూస్ మే 24: ఉపాధి వేతనదారులు భానుడి ప్రతాపానికి విలవిల్లాడుతున్నారు. పనులు చేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక ఉసూరుమంటున్నారు. ఎండ వేడి, ఉక్కపోతకు ఉక్కిబిక్కిరి అవుతున్నారు. చివరకు వడదెబ్బ లక్షణాలతో ఆసుపత్రి పాలవు తున్నారు. జిల్లాలోని 15 మండలాల్లోనూ ఉపాధి వేతనదారుల పరిస్థితి ఇలానే ఉంది. రోజూ ఉదయం 6గంటల నుంచి 10గంటల వరకు , మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు వేతనదారులతో ఉపాధి పనులు చేయిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో పని వేళల్లో మార్పులు చేసినప్పటికీ ప్రయోజనం ఉండడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో ఎండతీవ్రత ఉదయం 7 గంటల నుంచే ఎక్కువగా ఉండడం, పనులు చేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కొరవడడంతో వేతనదారులు వడదెబ్బకు గురై ఇబ్బందులు పడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

– జిల్లాలోని 15 మండలాల్లో 450 గ్రామ పంచాయతీల్లో సుమారు 383 ఉపాధి పనులు జరుగుతున్నాయి. రోజూ 1,68,759 మంది కూలీలు పనులు చేస్తున్నారు. వర్షపు నీటి సంరక్షణలో భాగంగా సోక్‌పిట్స్, ట్రెంచ్‌లు, చెరువు చానల్స్, ఫాంపాండ్స్ వంటి పనులు చేపడుతున్నారు. అయితే పనులు చేస్తున్న ప్రదేశాల్లో వేతనదారులకు రక్షణగా ఎక్కడా కూడ నిలువ నీడ ఉండడం లేదు. గుక్కెడు నీరు కూడా దొరకడం లేదు. దీంతో ఉపాధి వేతనదారులు వడదెబ్బకు గురై ఆరోగ్య సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

– నిబంధనల మేరకు ఉపాధి పనులు ప్రదేశంలో నీడకోసం టెంట్లు, తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పనిముట్లతో పాటు కూలీలకు ప్రథమ చికిత్స అందించేందుకు ఫస్ట్‌ఎయిడ్ కిట్లు వంటివి అందుబాటులో ఉంచాలి. కానీ అవేవీ కానరావడం లేదు.

– గతంలో మార్చి నుంచి వేసవి అలవెన్స్‌లను ఉపాధి వేతనాలతో కలిపి చెల్లించేవారు. కానీ అవి కూడా గత కొంతకాలంగా వేతనదారులకు చెల్లించడం లేదు.

– కొంతమంది వేతనదారులు తమ ఇంటి వద్ద నుంచి మజ్జిగ, తాగునీరు, తలకి టోపి వంటివి వారితో పాటు తీసుకువెళ్లి ఎండబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొందరు డీహైడ్రేషన్‌కు గురై సొమ్మసిల్లిపడితున్నారు.

– ముఖ ఆధారిత నమోదు (ఎఫ్ఆర్ఎస్) సక్రమంగా కాకపోవడంతో పనులు చేసే ప్రదేశంలో కూలీలు ఎండల్లోనే నిరీక్షించాల్సి వస్తోంది.

– సీతంపేట ఏజెన్సీలో రోజూ 40 నుంచి 44డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఉపాధి పనులు చేసే కూలీలు వడదెబ్బకు లోనై ఆసుపత్రులు పాలవుతున్నారు. జ్వరం, వాంతులు, తలనొప్పి, ఒళ్లునొప్పులు, వికారం



వంటి లక్షణాలతో ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతుతున్నారు. గడచిన కొద్ది రోజులుగా డీ హైడ్రేషన్ కేసులతో దోనుబాయి, కుసిమి, మర్రిపాడు పీహెచ్‌సీలతో పాటు సీతంపేట ఏరియా ఆసుపత్రి వడదెబ్బ రోగులతో కిటకిటలాడుతోంది. డీ హైడ్రేషన్‌కు గురై సీతంపేట ఏరియా ఆసుపత్రిలో చేరుతున్న వేతన దారులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని, ఈ పరిస్థితిని ఎంపీడీవోకు వివరించామని ఆసుపత్రి పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావు చెప్పారు. ఎండ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కొద్దిరోజులు ఉపాధి పనులు నిలుపుదల చేస్తే బావుంటుందని తెలియజేశామన్నారు.

కనీస సౌకర్యాలు లేక..

‘ కొంతకాలంగా రుక్మిణిగూడ, మొగదార, మొగదారగూడ గ్రామ పరిసరాల్లో ఉపాధి పనులు చేస్తున్నాం. అయితే అక్కడ కనీససౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. పనివేళల్లో మార్పులు తీసుకొచ్చినప్పటికీ నిలువనీడ లేక వడదెబ్బకు గురవుతున్నాం. ఎండవేడికి తట్టుకోలేక మా గ్రామంలో కొందరు ఉపాధి పనులకు రావడమే మానేశారు. ’ అని రుక్మిణిగూడకు చెందిన ఉపాధి వేతనదారుడు సవర రుగ్గయ్య తెలిపాడు.

ఏపీడీ ఏమన్నారంటే..

ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో వేతనదారుల కోసం టెంట్లు, తాగునీరు, మజ్జిగ, ప్రథమ చికిత్స కిట్లు గతంలో అందుబాటులో ఉండేవి.. అయితే ఇప్పుడు అవేవీ పనులు పనిచేసే ప్రదేశం లో లేవు. దీనిపై ప్రభుత్వానికి నివేదించాం. అని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ శ్రీహరి తెలిపారు.

## ఫుట్‌పాత్‌లపై జోరుగా అమ్మకాలు




క్రైం కౌంటర్ న్యూస్ మే 24: నగరంలోని రామకృష్ణా బీచ్ శని, ఆదివారాల్లో వారపుసంతను తలపిస్తోంది. ఫుట్‌పాత్‌లు,పార్కులను ఆక్రమించి అన్ని రకాల వ్యాపారాలు ఇక్కడ సాగిపోతున్నాయి. సందర్శకులు ఫుట్‌పాత్‌లపై నడిచే అవకాశమే కనిపించడం లేదు. గతంలో బీచ్, దానికి ఆనుకొన్న ఫుట్‌పాత్‌పై మొక్కజొన్న పొత్తులు, మురీమిక్చర్, వేరుశనగలు, ఐస్‌క్రీమ్‌లు, కూల్‌డ్రింక్‌లు తదితర ఆహార పదార్థాలు విక్రయించేవారు. వేసవి సెలవులు, ఎండల ధాటికి శని, ఆదివారాల్లో కుటుంబాలతో సహా సేదతీరడానికి బీచ్‌కు తరలివస్తున్నారు. ఈ రెండు రోజుల్లో ఆర్‌కే బీచ్ కిక్కిరిసిపోతోంది. వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేయాలో తెలియక చోదకులు అవస్థలు పడుతున్నారు. దీంతో రోడ్డు పక్కనే స్కూటర్లు, బైకులు పెట్టి వెళ్లిపోతున్నారు. కార్లను కూడా అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సిన పోలీసులు యంత్రాలు పట్టుకొని చలాన్లు రాయడం, పెండింగ్ చలాన్లు వసూలు చేయడంలో బిజీగా ఉంటున్నారు. ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు కనీస చర్యలు తీసుకోవడం లేదు.

ఇటీవల కొత్త వ్యాపారాలు

ఇటీవల బీచ్ రోడ్డులో కొత్త వ్యాపారాలు ప్రారంభమయ్యాయి. ఉచిత ప్రచారాలకు, రూపాయి ఖర్చు లేకుండా వ్యాపారం చేసుకోవచ్చునని చాలామంది చిన్న చిన్న బండ్లు, టెంట్లు వేసి విక్రయాలు చేస్తున్నారు. ఒక జ్యువెలరీ షాపు బంగారు నాణేలు విక్రయించింది. తాజాగా రడీమేడ్ దుస్తులు, పూలమొక్కలు, జాగింగ్ దుస్తులు, ఇంట్లో అలంకరణ సామగ్రి, ఇలా సంతల్లో దుకాణాలు పెట్టినట్టు ఫుట్‌పాత్‌లపై కార్లు పెట్టి వ్యాపారాలు సాగిస్తున్నారు. అయినా పోలీసులకు ఇవేమీ కనిపించడం లేదు. ఆయా దుకాణాల వద్దకు జనం భారీగా చేరుకుని, ట్రాఫిక్ స్తంభించినా పట్టించుకోవడం లేదు. ఇలాంటి అనధికార వ్యాపారాలను కట్టడి చేయాల్సిన బాధ్యత జీవీఎంసీపైన, ట్రాఫిక్‌ను చక్కదిద్దాల్సిన బాధ్యత పోలీసులపైనా ఉంది.

తూతూమంత్రంగా తరలింపు

అనధికార వ్యాపారాలకు సంబంధించిన ఫొటోలు తీసేందుకు ‘ఆంధ్రజ్యోతి’ ప్రయత్నిస్తుండగా ఇదేదో ఇబ్బందికరంగా మారుతుందని భావించిన జీవీఎంసీ అధికారులు హడావుడిగా ఒకటి రెండు దుకాణాలను తరలించారు. మిగిలిన వాటిని అలానే వదిలేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల యాజమాన్యా లు ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారించాయి. కొన్నేళ్లుగా విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లోని బీఈడీ కాలేజీల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంతోమంది విద్యార్థులు చేరుతున్నారు. దీనికి ప్రత్యేక కారణం ఉంది. ఆయా రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఫీజు చెలిస్తే చాలు. తరగతులకు హాజరుకపోయినా ఆ బాధ్యతను యాజమాన్యాలు చూసుకుం టాయి. సాధారణంగా కౌన్సెలింగ్‌లో సీటు దక్కించుకున్న విద్యార్థుల నుంచి నామమాత్రపు ఫీజులు వసూలు చేస్తారు. అయితే యాజమాన్య కోటా సీట్లను భర్తీ చేసుకుంటే భారీగా ఆదాయం సమకూరుతుంది. రాష్ట్రానికి, చెందిన విద్యార్థులకు ఈ కోటా సీట్లు కేటాయిస్తే ఒక్కో సీటుకు రూ.40 వేల నుంచి రూ.60 వేలకు మించి రాదు. అదే ఛత్తీస్‌గఢ్, ఒడిశా తదితర రాష్ట్రాల విద్యార్థుల నుంచి ఒక్కో ఏడాదికి రూ.లక్ష నుంచి రూ.1.5 లక్షల వరకు వసూలు చేసుకోవచ్చు. పరీక్ష ఫీజులు, ఇతర ఫీజుల పేరుతో మరో రూ.50 వేల వరకు లాగేస్తుంటారు. అంటే ఒక్కో విద్యార్థి నుంచి ఏడాదికి రూ.2 లక్షల వరకు గిట్టుబాటు అవుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల విద్యార్థులను ఆకట్టుకునే పనిలో అనేక కాలేజీ యాజమాన్యాలు నిమగ్నమయ్యాయి. బీఈడీ కోర్సుల్లో చేరాలన్న ఆసక్తిగల వారిని గుర్తించి, ముందుగానే సీట్లు రిజర్వు చేసుకోవాలని వల వేస్తున్నాయి. ఈ మేరకు కొందరు ఏజెంట్లను కూడా నియమించుకున్నట్టు సమాచారం.

ర్యాటిఫికేషన్ చేపట్టరా.?

ఏయూ పరిధిలోని బీఈడీ కాలేజీల్లో మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, భవ నాలు, ఇతర సదుపాయాలను పరిశీలించి వాటిని అధికారులు ర్యాటిఫై చేయాలి. అయితే వర్సిటీ అధికారులు డిగ్రీ, పీజీ కాలేజీల ర్యాటిఫికేషన్ ప్రక్రియను చేపట్టారని, బీఈడీ, బీపీఈడీ, ఎంపీఈడీ కాలేజీల ర్యాటిఫికేషన్ ప్రక్రియను పట్టించుకోలేదని పలువురు చెబుతున్నారు.

ఎఫ్ఆర్ఎస్ అమలుతో చెక్..

రాష్ట్ర ప్రభుత్వం బీఈడీ, డిగ్రీ, పీజీ, లా, ఇతర కోర్సులు నిర్వహించే కాలేజీల్లో ఎఫ్ఆర్ఎస్ అమలుచేయాలని నిర్ణయించింది. ఇప్పటికే అయిన ప్పటికీ అనేక కాలేజీలు దీనిని పట్టించుకోకుండా ఇతర రాష్ట్రాల విద్యార్థుల కు ప్రవేశాలు కల్పించేందుకు సిద్ధమవుతున్నాయి. ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలుచేస్తే అడ్డగోలు వ్యవహారాలకు చెక్ పడుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## ఇళ్లలోకి వరదనీరు వచ్చేలా తూరల ఏర్పాటు..!

క్రైం కౌంటర్ న్యూస్ మే 24: జాతీయ రహదారి నిర్మాణంలో ఇటీవల భాగంగా పలుచోట్ల రోడ్డుకు ఇరువైపులా వరదనీరు పారేలా ఎన్‌హెచ్ అధికారు లు పనులు చేపట్టారు. ఇందులో భాగం గా స్థానిక సీఆర్ఆర్ కాలనీ సమీపంలో జాతీయ రహదారిపై పెద్ద పెద్ద తూరలు ఏర్పాటు చేశారు. రోడ్డుపై నీరు నిలువ కుండా జాగ్రత్తలు తీసుకు నేందుకు డ్రె యినేజీ ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఒకవైపు నుంచి మరోవైపునకు వర్షం నీరు రోడ్డు కింద నుంచి వెళ్లేందుకు తూరలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వరదనీరు ఇళ్ల మీద పడుతుందని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నా రు. సుమారు 100 ఇళ్లు ఉన్న ప్రాంతం లో వర్షాకాలంలో ఆ తూరల వెంట వచ్చే వరదనీటితో ఇబ్బందులు తప్పవని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరి ష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధు ల్ని, అధికారులను కోరుతున్నారు. తమ ఇళ్ల మీదకు వరదనీరు వచ్చేలా పనులు జరుపుతున్నారని, ఇప్పటికే గ్రామంలో ఎన్‌హెచ్ రోడ్డు నిర్మాణం పేరుతో గ్రామంలో సగం మంది భూములు కోల్పోవాల్సి వచ్చిందని, ఇప్పుడు ఇళ్ల మధ్య ఎటువంటి డ్రెయినేజీ సదుపాయం లేకుండా తూరలు ఏర్పాటు చేయడం వల్ల తీవ్రంగా నష్టపోతామని వాపోతున్నారు.

# సినిమా



## శోభన్ బాబు గురించి ఆ స్టార్ నటి అలా అనేసిందేంటి?

టాలీవుడ్ లో ది మోస్ట్ హ్యాండ్సమ్ హీరోల్లో శోభన్ బాబు ఒకరని చెప్పవచ్చు. అందుకే ఆయనకు అందాల నటుడు, సోగ్గాడు, అంధ్రా అందగాడు.. ఇలా చాలా పేర్లు, బిరుదులు ఉన్నాయి. కొన్ని సినిమాల్లో ఆయన హీరోయిన్ల కంటే అందంగా కనిపించారంటే అతిశయోక్తి కాదు. అందుకే సామాన్యులే కాదు సెలబ్రిటీలు కూడా శోభన్ బాబును లైక్ చేసేవారు. ఇక హీరోయిన్లు అయితే సోగ్గాడితో కలిసి నటించడానికి పోటీ పడేవారు. అలా సుమారు 35 ఏళ్ల తన సినిమా కెరీర్ లో దాదాపు 200 కు పైగా సినిమాల్లో నటించారు శోభన్ బాబు. అందులోనూ దాదాపు అన్నీ హీరో పాత్రలే. ఏవో రెండు మూడు సినిమాల్లో మాత్రమే సహాయక నటుడిగా కనిపించారు. సినిమాల సంగతి పక్కన పెడితే.. డబ్బు విషయంలో శోభన్ బాబు చాలా నిక్కచ్చిగా వ్యవహరించేవారు. సినిమాల్లో సంపాదించిన డబ్బునంతా రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టేవారు. ఈ క్రమంలోనే ఆయన భారీగా ఆస్తులు పోగేసినట్లు సమాచారం. అయితే డబ్బు విషయంలో శోభన్ బాబు చూపిన అతి జాగ్రత్త ఆయనకు కొంచెం చెడ్డ పేరు తీసుకొచ్చిందన్న ప్రచారం ఉంది. పెద్దగా డబ్బులు ఖర్చు పెట్టడని, దాన ధర్మాలు చేసేవారు కూడా కాదని కొంత మంది ఆయన గురించి తప్పుగా అర్థం చేసుకున్నారు.

అయితే శోభన్ బాబు గుప్త దానాలు చేశారని, అయితే వాటిని ఎక్కడా చెప్పుకోలేదని కృష్ణం రాజు లాంటి హీరోలు శోభన్ బాబును కొనియాడారు. అయితే సీనియర్ నటి రమాప్రభ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ శోభన్ బాబు గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ' సినిమా ఇండస్ట్రీలో ఒక్కొక్కరు ఒక్కోలా ఉంటారు. శోభన్ బాబు విషయానికి వస్తే.. చాలా పీనా సోడు, పక్కా బిజినెస్ మైండ్, నోరు తెరిస్తే డబ్బు గురించి తప్పితే వేరే విషయం మాట్లాడడు. ఎవరికీ రూపాయి ఇవ్వడు. తన తిండే తాను తినడు. తన బట్టలు తాను వేసుకోడు. ఆయన గురించి ఇంతకంటే ఏం చెప్పలేను' అని చెప్పుకొచ్చారు రమా ప్రభ.అయితే డబ్బు విషయంలో తన ఆలోచనలు, ప్రణాళికల గురించి ఓ ఇంటర్వ్యూలో శోభన్ బాబు ఇలా మాట్లాడారు. ' చాలా మంది నన్ను పిసినారి అంటున్నారు. ఎన్టీఆర్ ఓ మాట అంటుండేవారు. నా అభిమానులందరికి తలా ఒక్క రూపాయి ఇచ్చుకుంటూ వెళ్తే.. ఆతరువాత ఆ రూపాయి నేను అందరిని అడుక్కోవలసి వస్తుంది.. అని అనేవారు. అందుకే నేను అపాత్రదానం చేయను. అర్థం లేని చోట ఎక్కువ ఖర్చు పెట్టను. నన్ను నమ్ముకున్న 60 కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని నేను డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉంటాను. ఆ 60 కుటుంబాలకు నేను ఎంత చేశాను, ఏం చేశాను, ఎంత మంది నావల్ల చదువుకుంటున్నారు అనేది నేను ఎప్పుడు ఎక్కడా చెప్పలేదు. దానం చేసి చెప్పుకోవలసిన అవసరం కూడా లేదు. ఎవరు ఎన్ని అన్నా.. నేను ఏం చేశాను అన్నది నాకు తెలుసు' అని శోభన్ బాబు ఫుల్ క్లారిటీ ఇచ్చారు.



## పచ్చి మామిడి కాయతో ఆరోగ్యానికి పిచ్చి లాభాలు.



వేసవి రాగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది పండ్ల రాజైన మామిడి పండు. ఆ తియ్యని, రసవంతమైన రుచిని ఇష్టపడని వారుండరు. అయితే కేవలం పండు మాత్రమే కాదు.. పుల్లగా ఉండే పచ్చి మామిడికాయ కూడా ఈ సీజన్‌లో ఒక అమృతం లాంటిదనే చెప్పాలి. ఉగాది పచ్చడి నుండి నోరూరించే ఆవకాయ వరకు, ఘాటైన చట్నీల నుండి చల్లని ఆమ్ పన్నా వరకు పచ్చి మామిడికాయలను ప్రతి ఇంట్లో రకరకాలుగా వాడుతుంటారు. పచ్చి మామిడికాయ కేవలం నోటికి రుచిని అందించడమే కాదు.. ఎండ తీవ్రత నుండి మన శరీరాన్ని కాపాడే బోలెడన్ని పోషకాల గని అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్ ఎ, సి, కె, బి6 లతో పాటు ఫైబర్, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవిలో పచ్చి మామిడికాయను మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ఆ 6 అద్భుత ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

### జీర్ణక్రియకు అమృతం.. మలబద్ధకానికి చెక్

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పచ్చి మామిడికాయలలో పీచుపదార్థం అత్యధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. వేసవిలో వేడి వల్ల వచ్చే మలబద్ధకం, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యలను నివారించడంలో పచ్చి మామిడికాయ ఒక దివ్యౌషధంగా పనిచేస్తుంది.

### నిగనిగలాడే చర్మం.. దృఢమైన జుట్టు

పచ్చి మామిడిలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, జింక్, ఐరన్, విటమిన్ ఇ వంటి పోషకాలు మీ జుట్టుకు, చర్మానికి అద్భుతమైన పోషణను అందిస్తాయి. ఇందులోని విటమిన్ సి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మంపై ముడతలు పడకుండా గ్లో తెస్తుంది. అలాగే ఐరన్, జింక్ జుట్టు కుదుళ్లను బలపరిచి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

### గుండె ఆరోగ్యానికి శ్రీరామరక్ష

పచ్చి మామిడికాయలలో శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడే పవర్‌ఫుల్ యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. అంతేకాకుండా వాటిలోని ఫైబర్, పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. తద్వారా మొత్తం గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

### డయాబెటిస్ ఉన్నవారికి కూడా సేఫ్

పచ్చి మామిడికాయకు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. దీనివల్ల ఇది తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇందులో పీచుపదార్థం అధికంగా ఉండటం వల్ల, ఇది మధుమేహ రోగుల మెటబాలిజానికి ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఊరగాయల రూపంలో కాకుండా పచ్చి ముక్కలుగా లేదా పన్నా రూపంలో తీసుకోవడం మంచిది.

### డీహైడ్రేషన్, వడదెబ్బ నుండి రక్షణ


ఎండల్లో తిరగడం వల్ల శరీరం లోని సోడియం క్లోరైడ్, స్వేదం రూపంలో బయటకు పోయి నీరసం వస్తుంది. పచ్చి మామిడికాయను కొద్దిగా ఉప్పు చల్లుకుని తినడం వల్ల లేదా దాని జ్యూస్ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ఇది వడదెబ్బ తగలకుండా బాడీని చల్లబరుస్తుంది.

### లివర్, గాల్ బ్లాడర్ క్లీనింగ్

పచ్చి మామిడి ముక్కలను నమలడం వల్ల లాలాజలం, పిత రసం ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, ప్రేగులలో బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లను అరికట్టడానికి ఎంతగానో తోడ్పడుతుంది.

పచ్చి మామిడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దీనిని అతిగా తినకూడదు. ముఖ్యంగా కాయ కోసినప్పుడు వచ్చే జిగురు నోటికి లేదా పెదవులకు అంటకుండా జాగ్రత్తపడాలి, లేదంటే బొబ్బలు వచ్చే అవకాశం ఉంది.

## బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి



మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరో ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి, నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది. ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

## యార్కర్ కింగ్ కెరీర్‌లోనే చెత్త సీజన్..




ముంబై ఇండియన్స్ వెన్నుముక, ప్రపంచ స్థాయి మేటి ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఐపీఎల్ 2026 సీజన్ ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఈ ఏడాది లీగ్ దశలో ఘోరంగా విఫలమైన బుమ్రా, తన కెరీర్‌లోనే అత్యంత పేలవమైన ప్రదర్శనను నమోదు చేశాడు. 2015 తర్వాత అతను ఈ స్థాయిలో వికెట్లు తీయలేక ఇబ్బంది పడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.ముంబైలోని వాంఖెడే స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తాము మొదట బౌలింగ్ చేస్తున్నట్లు ప్రకటిస్తూ, బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పించినట్లు తెలిపాడు. బుమ్రా స్థానంలో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చాడు. కాగా, ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఈ మ్యాచ్‌లో విజయం అత్యంత కీలకంగా మారింది. ఇప్పటికే పాయింట్ల పట్టికలో అగ్రస్థానాల్లో నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు మే 26న క్వాలిఫయర్ 1లో తలపడనుండగా, మూడో స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మే 27న ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది.ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ సాధించిన విజయాల్లో బుమ్రా పాత్ర అసాధారణమైనది. 2013లో అరంగేట్రం చేసినప్పటి నుంచి 158 మ్యాచుల్లో 187 వికెట్లు పడగొట్టి లీగ్‌లోనే అత్యుత్తమ బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. కానీ ఈ 19వ సీజన్ మాత్రం అతనికి ఏమాత్రం కలిసిరాలేదు. ఈ సీజన్లో తాను ఆడిన మొదటి 6 మ్యాచుల్లో బుమ్రా ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. మొత్తం 13 మ్యాచుల్లో కేవలం 4 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగాడు. అతని పరుగుల నియంత్రణ రేటు 8.36 గా బాగున్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. అతని బౌలింగ్ సగటు కూడా 102.50 కి పడిపోయింది. గతంలో 2013, 2014, 2015 సీజన్లలో మాత్రమే బుమ్రా సింగిల్ డిజిట్ వికెట్లకు పరిమితమయ్యాడు. ఆ తర్వాత ప్రతి సీజన్లోనూ కనీసం 15 కి పైగా వికెట్లు తీస్తూ వచ్చాడు. ముఖ్యంగా 2020లో 27 వికెట్లు తీసి ముంబైకి ఐదోసారి ట్రోఫీని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. బుమ్రా ఫామ్ కోల్పోవడం వెనుక ఉన్న కారణాలను ముంబై ఇండియన్స్ ప్రధాన కోచ్ మహేల జయవర్ధనే విశ్లేషించారు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ 2026 టోర్నమెంట్‌లో బుమ్రా చిన్న చిన్న శారీరక ఇబ్బందులతో ఆడాడని, ఆ ప్రభావం ఐపీఎల్‌పై పడిందని పేర్కొన్నారు. ప్రపంచకప్ ఒత్తిడి, శారీరక అలసట కారణంగానే అతను తన పాత లయను అందుకోలేకపోయాడు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను
క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా | సంపుటి : 02 | సంచిక : 178 | సోమవారం 25- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2

రిపోర్టర్లు కావలెను
క్రైం కౌంటర్
తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.
సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

## ఎబోలాపై అప్రమత్తం




**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** ఆఫ్రికా దేశాలను వణికిస్తున్న ఎబోలా వైరస్‌పై జిల్లా ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. నగర పరిధిలోని పలు వర్సి టీలు, కాలేజీల్లో ఆఫ్రికాదేశాలకు చెందిన విద్యార్థులు ఉన్న తవిద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాద వ్ హెచ్చరికలతో జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు రంగంలోకి దిగారు. కాంగో, సూడాన్, ఉగాండా తదితర దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రయాణికులకు ఎయిర్‌పోర్టు, పోర్టు లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేశారు. అనుమా నిత లక్షణాలున్న వారి నుంచి నమూనాలను సేకరిస్తారు. ఈ మేరకు రెండుచోట్ల ఇద్దరు సూపర్‌వైజర్లను నియమించారు. ఆయా దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల్లో జ్వరం, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, రక్తస్రావం కావడం వంటి లక్షణాలు గుర్తిస్తే వారిని 21 రోజులపాటు క్వారంటైన్ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు పెద వాల్తేరులోని ఛాతి, అంటువ్యాధుల ఆస్పత్రిలో 30 పడకల తో ఎబోలా ఐసోలేషన్ వార్డును సిద్ధం చేస్తున్నారు.

పుణేకు నమూనాలు

అనుమానితుల నుంచి నమూనాలను సేకరించే బాధ్య తను కేజీహెచ్‌లోని వీఆర్‌డీఎల్ ల్యాబ్ సిబ్బందికి అప్పగిం చారు. వీటిని పుణేలోని ల్యాబ్‌కు పంపించనున్నారు. ఫలి తాలు వచ్చే వరకు అనుమానితులను ఛాతి ఆస్పత్రిలో ఐసోలేట్ చేయనున్నారు. వ్యాధి పట్ల వైద్యులకు అవగా హన కల్పించేందుకు ఆంధ్రా మెడికల్ కళాశాల మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ ప్రొగ్రా మ్ నిర్వహించనున్నారు. ఎబోలా వైరస్ వ్యాప్తి చెందు తున్న నేపథ్యంలో ఆఫ్రికా దేశాల నుంచి గత 21 రోజుల్లో ఎవరైనా నగరానికి వస్తే, వారిలో వ్యాధికి సంబంధించిన లక్షణాలుంటే వెంటనే ఆరోగ్యశాఖకు సమాచారం అందిం చాలని అధికారులు కోరుతున్నారు.

## చావలిపాడులో ఎంఎస్ఎంఈ పార్కు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** రాష్ట్ర వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ లను ప్రోత్సహించి యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో ఒక ఎంఎస్ ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మూడు దశల్లో మొత్తం 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పా టు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా తొలి దశలో 55 పార్కులను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా కైకలూరు నియో జకవర్గం మండవల్లి మండలం చావలిపాడులో ఎంఎస్ ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. ఏపీఐ ఐసీ ఆధ్వర్యంలో రూ.14.80 కోట్లు అంచనా వ్యయంతో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణా నికి సోమవారం ఉదయం 9 గంటలకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. స్థానికంగా ఎమ్మె ల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఇతర నాయకులు పాల్గొంటారు. 2.8 ఎకరాల్లో అభివృద్ధి కానున్న ఈ ప్రాజెక్టు ద్వారా చిన్న పరిశ్రమలకు ఒకే చోట మౌలిక వసతులు కల్పించనున్నారు. తక్కువ పెట్టుబడి తో యువ పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు ప్రారంభించే అవకాశాలు లభించనున్నాయి. ఈ పార్కు ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, చిన్న తరహా తయారీ యూనిట్లు, మహిళా స్వయం ఉపాధి పరిశ్రమలకు ఊతం లభించే అవకాశం ఉంది. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రవాణా, గోదా ములు, చిన్న వ్యాపారులకు ప్రోత్సాహం లభిం చనుంది. మండవల్లి--కైకలూరు ప్రాంతం పారి శ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని స్థానికులు భావిస్తున్నా రు. చావలిపాడు ఎంఎస్ఎంఈ పార్కు త్వరిత గతిన పూర్తయితే కైకలూరు నియోజకవర్గానికి పారిశ్రామిక రంగంలో ప్రత్యేక గుర్తింపు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## భానుడి ప్రతాపంతో అట్టుడికిన జిల్లా

**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** జిల్లాలో ఆదివారం అత్యధికంగా కుక్కునూరు మండలంలో 47.3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమో దైంది. చింతలపూడి 46.9, భీమడోలు, ఉంగుటూరు 46.7, కొయ్యలగూడెం 46.6, లింగపాలెం 46.1 సెంటీ గ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు, జంగా రెడ్డిగూడెం, నూజివీడు, చింతలపూడి, భీమడోలు, పోల వరం, కుక్కునూరు తదితర ప్రాంతాల్లో ప్రధాన రహ దారులు నిర్మానుష్యంగా మారాయి. బయట ఉన్నా ఇంట్లో ఉన్నా వడగాడ్పుల దెబ్బకు తల్లడిల్లాల్సి వస్తోం ది. వృద్ధులు, పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఒక పక్క గాలిలో తేమ శాతం గణనీయంగా పడి పోతుండడంతో ఉక్కబోతను భరించలేక ప్రజలు అవ స్థలు పడుతుంటే మరో వైపు విద్యుత్ అంతరాయాలతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నారు. రాత్రి సమయాల్లో అప్ర కటిత కోతలతో నిద్రలేక అసహనానికి గురవుతున్నా రు. వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు అవస్థలు పడాల్సి వస్తోంది. శీతల పానీయాల దుకాణాలు రద్దీగా కనిపించాయి. సోమ, మంగళ వారాల్లో జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్ర తలు నమోదవు తాయని ఇప్పటికే రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. 25న జిల్లాలో నాలుగు మండలాల్లో అత్యం త తీవ్రకరమైన వేడిగాలులు, 15 మండలాల్లో తీవ్ర మైన వేడిగాలులు వీస్తాయని, 26న 22 మండలాల్లో తీవ్రకరమైన వేడిగాలులు వీస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాగాన్ని అప్రమత్తం చేసినట్టు కలెక్టర్ వెట్రిసెల్వి పేర్కొన్నారు. రద్దీ ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, శీతలీకరణ షెల్టర్లు , నీడ ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండ డంతో విద్యుత్ అంతరాయాలు కొనసాగుతున్నాయి. విద్యుత్ వినియోగం నాలుగురోజులుగా పెరగడంతో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పెరిగి ట్రిప్ అవుతున్నట్టు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

నేటి నుంచి రోహిణీ కార్తె

ఈనెల 25వ తేదీ నుంచి రోహిణి కార్తె ప్రారంభవుతున్న తరుణంలో ఆ కార్తె ప్రభావం ఎక్కువగా కనిపించే అవకాశాలున్నాయని పంచాంగ కర్తలు చెబుతున్నారు. సాధారణంగా రోహిణి కార్తెలో రోళ్లు బద్దలయ్యే రీతిలో ఎండల తీవ్రత ఉ



ంటుందని చెబుతుంటారు. వారం రోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు చూస్తే ఇది నిజమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని పలువరు వ్యాఖ్యానిస్తున్నారు.

అంతా నిర్మానుష్యం

ముదినేపల్లి/కామవరపుకోట/కొయ్యలగూడెం: ముదినేపల్లి ప్రాంతంలో ఎండ మండింది. ఉష్ణోగ్రత 45 డిగ్రీలు నమోదు కాగా వడగాడ్పులు తీవ్రంగా వీచాయి. ఉదయం 11 గంటలకే రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ముదినేపల్లిలో ఎప్పుడూ జనం రద్దీగా ఉండే గురజ రోడ్డు కూడలి నిర్మానుష్యంగా కనిపించింది. హోటళ్ళు, టీస్టాల్స్ ఉదయం 11 గంటలకే మూసేశారు. ముదినేపల్లి, వడాలి, సింగరాయ పాలెం సెంటర్లలో వ్యాపార సంస్థలను సాయంత్రం 6 గంటల వరకు మూసే ఉంచారు. కామవరపుకోట మండలంలో గ్రామాలు నిప్పుల గుండంగా మారాయి. వీధులన్నీ జన సంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. కొయ్యలగూడెంలో ఉదయం 11 గంటలకే జాతీయ రహదారి నిర్మానుష్యంగా మారింది. షాపులు మూతపడ్డాయి. కొయ్యలగూడెం-- జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం-- తాడేపల్లిగూడెం, కొయ్యలగూడెం-- పోలవరం ప్రధాన రహదారులు రాకపోకలు లేక నిర్మానుష్యంగా మారాయి.

## పారిశుధ్యంలో అవినీతి కంపు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** ఒక ట్రిప్పు చెత్త తరలించి మూడు నాలుగు ట్రి ప్పులు తోలినట్లు బిల్లులు చేసుకుని అధికా రులు యథేచ్ఛగా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో కో ట్లాది రూపాయలు అవినీతి జరుగుతున్నా అడిగే నాథుడే కరువయ్యాడు. చెత్త తరలిం పునకు సొంతంగా 18 వాహనాలు, అద్దె రూపంలో కాంట్రాక్ట్ వాహనాలు 36 ఉన్నాయి. ఇవి చాలవన్నట్లుగా ప్రైవేటు వాహనాల పేరుతో నకిలీ బిల్లులు చేసుకుంటూ అధికారులు త మ జేబుల్లోకి వేసుకుంటున్నారు. ప్రతి బిల్లు కూ కమీషన దండుకుంటూ ప్రజా?ధనాన్ని నీళ్లలాగా తాగేస్తున్నారు. కోట్లాది రూపాయా లు వెచ్చిస్తున్న క్రమంలో అసలు నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదు. అయితే ఎటుచూసిన చెత్త, మురుగు, ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. నిధులు మాత్రం కోట్లాది రూపాయలు బిల్లుల రూపంలో మెక్కేస్తున్నారు. ఒక ట్రిప్పు చెత్తను తరలిస్తూ మూడు నాలుగు ట్రిప్పులు తోలినట్లు బిల్లులు చేసుకుంటు న్నారు. ఇటీవల ఏసీబీకి చిక్కిన ఇనచార్జి ఎంహెచవో, ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఓ ఎగ్జామినర్, ఓ అకౌంట్స్ ఆఫీసర్ల పాత్ర కీలకంగా ఉన్నట్లు నగరపాలకసంస్థలో జోరుగా చర్చసాగుతోంది. వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కాంట్రాక్టర్లకే రూ.6కోట్ల వరకు ప్రైవేటు అద్దె చెత్త తరలింపునకు బిల్లులు చెల్లించడం పట్ల సర్వత్రా విమర్శలు విన వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ప్రజాప్రతినిధులకు బినామీలుగా వ్యవహరించిన ఇద్దరు ప్రైవేటు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం వెనుక ఆ నలుగురు అధికారులు కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. చెల్లించిన బిల్లుల్లో పర్సంటేజీల రూపం లో నలుగురు అధికారులకు వాటాలుగా పంచినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఇందులో ఉ న్నతాధికారులకు కూడా వాటాలు చెల్లించారా లేక ఆ నలుగురే పంచుకున్నారా అనేదానిపై సందేహాలున్నాయి.

ఆ ఇద్దరిపై ఎందుకంత మోజు?

నగరపాలక సంస్థలో ఆరు శానిటేషన సర్కిళ్లు ఉన్నాయి. నగరపాలక సంస్థకు చెందిన 18వాహనాలతో పాటు కాంట్రాక్టర్ల ద్వారా 36అద్దె వాహనాలు చెత్త తరలింపుకోసం వినియోగిస్తున్నారు. నగరపాలక సంస్థలో రెగ్యులర్‌గా సుమారు 40మంది కాంట్రాక్టర్లు పనులు చేస్తుంటారు. వీరిలో నేరుగా గత వైసీపీ రంగు వేసుకున్న వారు 10మందికి పైగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వైసీపీ రంగు వేసుకున్న ఇద్దరు కాంట్రాక్టర్లకే చెత్త తరలింపునకు రోజువారి బిల్లుల కోసం సుమారు రూ.6కోట్లకుపైగా బిల్లులు చెల్లించారు. అంటే ఆ వైసీపీ కాంట్రాక్టర్లపై నగరపాలకసంస్థ అ?ధికారులకు ఎం దుకంత మోజు అనేది ఇక్కడ చర్చనీయ అంశం గా మారింది. అంతేగాక చెత్త తరలింపు వాహనాలు ఏపీ02 డిసి 1305, ఏపీ39 యూటీ 1352, ఏపీ39 యూఎస్ 1412 నంబర్ల వాహనాలపైనే ఎక్కువ బిల్లులు చెల్లించినట్లు సమాచారం. ప్రైవేటు చెత్త వాహనాల పేరుతో కోట్లాది రూపాయల నిధులు సంస్థలోని కొందరు అధికారులు తమ జేబుల్లోకి వేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇంత తతంగం జరుగుతున్నా ఉ న్నతాధికారులు ఎందుకు నియంత్రించలేకపోతున్నారనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రైవేటు ట్రాక్టర్ల ద్వారా చెత్త తరలింపుతో తప్పుడు బిల్లులు చెల్లిస్తూ ముడుపుల రూపంలో గుంజుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## గోవధకు పాల్పడితే పీడీ యాక్టు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** జిల్లాలో ఎవరైనా పశువుల అక్రమ రవాణా, గోవధకు పాల్పడితే చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తప్పవని, పీడీయాక్టు ప్రయోగిస్తామని ఎస్పీ దామోదర్ హెచ్చరించారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలపై జిల్లా పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. చట్టాలను అమలు చేయడంతో పాటు జంతువులను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రక్రియలో సీసీ కెమెరాలు, మొబైల్ పెట్రోలింగు, డ్రోన్ నిఘా వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. గోవులను అక్రమంగా తరలించడం, హింసించడం అనుమతులు లేకుండా వధ శాలలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని చెప్పారు. జిల్లాలో చెక్‌పోస్టులు బలోపేతం చేశామని, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గోవుల అక్రమ రవాణాకు అవకాశం వున్న అన్ని దారుల్లో అధికారులు, సిబ్బందితో నిఘా పెట్టామని, వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. రాత్రి వేళల్లో వాహన తనిఖీలు మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకూ పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై 11 కేసులు నమోదు చేసి 25 మందిని అరెస్టు చేయడంతో పాటు 12 వాహనాలను, 156 పశువులను సీజ్ చేశామని తెలిపారు.



# ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** కర్నూలు జిల్లాలో శనివారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. కర్నూలు నగరంలో పాటుగా ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. వర్షానికి భారీ ఈదురుగాలులు తోడుకావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. ఎక్కడ చూసినా హోర్డింగులు, ఫ్లెక్సీలు, చెట్లు, చెట్లకొమ్మలు, విరిగి పడటంతో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. కర్నూలు జిల్లాలోని 5 మండలాలు, 29 గ్రామాల్లో గాలివాన ధాటికి విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని విద్యుత్ అంతరాయం ఏర్పడింది. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం 10 గంటల తర్వాత చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను అధికారులు పునరుద్ధరించారు. విద్యుత్‌శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపాదికన విద్యుత్‌లైన్ల మరమ్మతు పనులు చేపట్టారు. విద్యుత్ లేకపోవడంతో ప్రజలు కనీస అవసరాలకు అల్లాడిపోయారు. కొన్ని ప్రాంతాల్లో 24 గంటలకు పైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

విద్యుత్‌శాఖకు రూ. 1.25 కోట్ల నష్టం

జిల్లాలో శనివారం గాలివాన బీభత్సానికి విద్యుత్‌శాఖకు రూ. 1.25 కోట్ల నష్టం కలిగింది. 33 కేవీ స్తంభాలు ఐదు, 11 కేవీ స్తంభాలు 239, 225 ఎల్‌టీ స్తంభాలు నేలకొరిగాయి. అదేవిధంగా 15 కిలోమీటర్ల మేర 11 కేవీ లైన్, 48 కిలోమీటర్ల మేర ఎల్‌టీ లైన్, 17 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. నగరంలో ఎక్కువగా చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ తీగలు తెగిపడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దాదాపు 150-200 ప్రాంతాల్లో విద్యుత్‌తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడటం వల్ల ఇబ్బందులు తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో ఎక్కువ నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. మరో వైపు కర్నూలు ఎస్ ఈ పి.ప్రద?పకుమార్ ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శనివారం అర్ధరాత్రి నుంచే మరమ్మతు పనులు చేపట్టారు. రేయింబవళ్లు లైన్లలో పనిచేస్తూ విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.

జిల్లాలో శనివారం గాలివాన బీభత్సానికి విద్యుత్‌శాఖకు రూ. 78.52 లక్షలు నష్టం కలిగింది. జిల్లా వ్యాప్తంగా 33 కేవీ స్తంభాలు ఐదు, 11 కేవీ స్తంభాలు 229, 11కేవీ పీడర్స్ 59, ఎల్‌టీ స్తంభాలు 239 నేలకొరిగాయి. అదేవిధంగా 15 కిలోమీటర్ల మేర 11 కేవీ లైన్, 13.5 కిలోమీటర్ల మేర ఎల్‌టీ లైన్, 17 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. నగరంలో ఎక్కువగా చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ తీగలు తెగిపడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దాదాపు 150-200 ప్రాంతాల్లో విద్యుత్‌తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడటం వల్ల ఇబ్బందులు తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో ఎక్కువ నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. మరో వైపు కర్నూలు ఎస్‌ఈ పి.ప్రద?పకుమార్ ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శనివారం అర్ధరాత్రి నుంచే మరమ్మతు పనులు చేపట్టారు. రేయింబవళ్లు లైన్లలో పనిచేస్తూ విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని శ్రీనివాసనగర్‌లో 132 కేవీ విద్యుత్ లైన్ ఇళ్ల మధ్యలో ఉంది. ఆ లైన్ టవర్ టు టవర్ మధ్యలో విద్యుత్ తీగలు దెబ్బతిన్నాయి. గాలుల వేగానికి ఆ తీగలు తెగిపోయి ఉంటే భారీ ప్రమాదమే జరిగేది. ఉదయమే సగానికి పైగా తెగి పోయిన 132 కేవీ లైన్ తీగలను గుర్తించిన డీఈఈలు అదినారాయణ, జగదీశ్‌కుమార్, ఉశేనివలి, హాట్‌లైన్ సీఎఫ్ఎం సిబ్బంది సి.బసవయ్య, గంగరాజులు 12 గంటల పాటు శ్రమించి విద్యుత్ తీగలను పునరుద్ధరించారు.

ఉద్యోగనగర్‌లో అంధకారం

వర్షం కారణంగా శనివారం సాయంత్రం 5 గంటలకు కరెంట్ పోగా ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు అధికారులు కరెంట్ ఇవ్వలేక పోయారని ఉద్యోగనగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఏఈ కార్యాలయం, లైన్‌మెన్‌లకు సమాచారం ఇచ్చినా సరిగా స్పందించలేదని ఆసహనం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు తాగడానికి మంచినీరు లేక అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. సంబంధిత విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పగిడ్యాల మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఓ గొర్రెల కాపరి పిడుగుపాటుకు మృతిచెందాడు. నందికొట్కూరు పట్టణం వడ్డెపేట కాలనీకి చెందిన కందాల రాముడు(60) పగిడ్యాల మండలం సంగిరేణి పల్లె వద్ద గొర్రెలు మేపేందుకు వెళ్లాడు. అక్కడ పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంటేశ్వర్లు నివాళుర్పించారు. మృతుడి కుటుంబానికి రూ. 20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా మృతి చెందిన రాముడికి ముగ్గురు కుమారులు సంతానం. శనివారం అర్ధరాత్రి గాలివాన బీభత్సానికి కర్నూలు నగరం అతలాకుతలమైంది. ఈ క్రమంలో మున్సిపల్ యంత్రాంగం చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి. శిక్షణ నిమిత్తం హైదరాబాద్ పర్యటన ముగించుకుని వచ్చిన నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెల్లవారుజాము 4 గంటల నుంచే నగరంలో పర్యటించారు. తెల్లవారుజాము నుంచే అధికారులు సైతం క్లియరెన్స్ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. దీంతో అధికారులు, పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచి సాయంత్రం దాకా వీధుల్లో పర్యటించారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోకి వెళ్లి ముమ్మర చర్యలు చేపట్టారు. గంటల వ్యవధిలోనే చెట్ల తొలగింపును పూర్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు... మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రఘుతో కలసి రోడ్డుకు అడ్డుగా పడిన చెట్లను తొలగించడం విశేషం. ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర అత్యవసర పరిస్థితుల సమయాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యల్లో ఎప్పుడు యువత సేవాభావంతో ముందుండాలని కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండ అన్ని శాఖలతో కలిసి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు రాజు, మునిస్వామి, రవి, రమేష్, హుస్సేన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## వేడిగాలులకు చనిపోతున్న కోళ్లు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** రణస్థలం మండలం కమ్మసిగడాం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో కోళ్లఫారం ఏర్పాటు చేసుకున్నాడు. లక్షలాది రూపాయలతో షెడ్లు నిర్మించాడు. వ్యాపారం బాగా సాగుతుందనుకుంటున్న తరుణంలో వేసవి తాపంతో ఒక్కసారిగా కోళ్లు మృత్యువాత చెందాయి. దీంతో బాగా నష్టం తప్పదని ఆందోళన చెందుతున్నాడు.

లెంకపేట గ్రామానికి చెందిన రవికుమార్ ఇంటర్ వరకూ చదువుకున్నాడు. స్థానికంగా ఉంటూ ఉపాధి పొందవచ్చన్న భావనతో కోళ్ల పెంపకంపై దృష్టి సారించాడు. కానీ ఈ ఏడాది వేసవి ప్రారంభం నుంచి కోళ్లు మృత్యువాత చెందుతుండడంతో ఆందోళనతో ఉన్నాడు.

గతంలో ఎన్నడూలేని విధంగా ఈ వేసవిలో ఎండలు పౌల?ట్ర పరిశ్రమను దెబ్బ తీస్తున్నాయి. ఎండల ధాటికి వడగాలులు తోడవుతుండడంతో పౌల?ట్రఫారాల్లో పదుల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీంతో నిర్వాహకులు తమకు నష్టం తప్పడం లేదని ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది యువత కోళ్లఫారాల ద్వారా స్థానికంగా జీవనోపాధి పొందుతున్నారు. వ్యవసాయంతో అనుసంధానంగా కోళ్లను పెంచుతున్నారు. ఒక్క రణస్థలం మండలం పరిధిలోని 250 కోళ్ల ఫారాలు ఉన్నాయి. సుమారు 15 లక్షల వరకూ కోళ్లను పెంచుతున్నారు. ఎచ్చెర్లలో 2 లక్షల కోళ్లు, లావేరు 50వేల కోళ్లు, జి.సిగడాంలో 2 లక్షల వరకూ కోళ్లు పెంచుతున్నారు. జిల్లాలో గుడ్లుపెట్టే కోళ్లఫారాలు సైతం విరివిగా ఉన్నాయి. కోడిపిల్లలు ధరతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం, ఇప్పుడు వేసవి తాపానికి కోళ్లు చనిపోతుండడంతో నిర్వాహకులు నష్టపోతున్నారు. ఒక్కో కోడి అందుబాటులోకి వచ్చేసరికి 45 రోజుల సమయం పడుతుంది. దాని సంరక్షణకు రూ. 160 ఖర్చు చేయాల్సి వస్తోంది. వర్షాలు లేక కోళ్లమేతకు ఉపయోగించే మొక్కజొన్న, తవుడు కొరత ఏర్పడి మేత ఖర్చులు పెరిగిపోయాయి. విద్యుత్ చార్జీలు కూడా పెరిగిపోయాయి. ఎండ తీవ్రతతో కోళ్ల ఉత్పత్తి కూడా తగ్గిపోయింది. మరోవైపు వడగాల్పుల దెబ్బకు 20 నుంచి 25 రోజుల వ్యవధిలో కోళ్లు మృతి చెందడంతో నిర్వహణ కష్టమవుతోందని నిర్వాహకులు వాపోతున్నారు. కోళ్లు ఎండల తీవ్రతను తట్టుకునేలా షెడ్లకు చుట్టూ తడి గోనె సంచులు కడుతున్నారు. వాటికి ఎప్పటికప్పుడు నీటితడులు అందిస్తున్నారు. రణస్థలం మండలంలో నీటికొరత ఉండడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని తెస్తున్నామని, అదనపు భారం తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

నిర్వహణ కష్టం

ఫారాల్లో కోళ్లు మృతి చెందుతున్నాయి. ఇందులో 25 రోజులు పూర్తిచేసుకున్నవే అధికం. వాటిపై సుమారు రూ. 100 వరకూ ఖర్చుచేశాం. ప్రతిరోజూ పదుల సంఖ్యలో కోళ్లు మృతిచెందుతున్నాయి. గత మూడు రోజుల్లో 100 కోళ్లు వడగాల్పులకు మృత్యువాత పడ్డాయి. ఇలా అయితే కోళ్లఫారాల నిర్వహణ చాలా కష్టం.

– ఆబోతుల సత్యం, కోళ్లఫారం నిర్వాహకుడు, సీతారాంపురం

జాగ్రత్తలు తప్పనిసరి

వేసవిలో కోళ్లఫారం నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి. కోళ్లకు నీరు విరివిగా అందించాలి. షెడ్ల చుట్టూ తడి గోనె సంచులు పెట్టాలి. ఎండ తీవ్రత, వేడిగాలులకు దూరంగా ఉంచితేనే కోళ్లు బతుకుతాయి. ఈ నెల రోజులపాటు చాలా జాగ్రత్తగా ఉండాలి.

# పరిమితికి మించి శిలల రవాణా

**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** భారీ గ్రానైట్ శిలలు తరలించే ట్రాలర్ లారీలతో చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని పలు రహదారులు, వంతెనలకు ముప్పు పొంచివుంది. ముఖ్యంగా బీఎన్ రోడ్డులో శిథిలావస్థకు చేరిన కల్వర్టులు, వంతెనలు కూలిపోతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వంతెన సామర్థ్యంకన్నా రెట్టింపు బరువుతో గ్రానెట్ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ ఆర్అండ్‌బీ, పోలీసు, రవాణా శాఖల అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు.

చోడవరం నియోజకవర్గం రావికమతం, మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలంలో పది నుంచి పదిహేను వరకు గ్రానైట్ క్వారీలు వున్నాయి. వీటి నుంచి భారీ గ్రానైట్ శిలలను విశాఖ, చెన్నైలకు తరలిస్తుంటారు. ట్రాలర్ల సామర్థ్యాన్నిబట్టి (టైర్లు) ఒక్కో వాహనంపై రెండు నుంచి నాలుగు వరకు శిలలను రవాణా చేస్తారు. ఆయా క్వారీల నుంచి గ్రానైట్ రాళ్లను రావికమతం, మాడుగుల, బుచ్చెయ్యపేట, చోడవరం, అనకాపల్లి మండలాల మీదుగా జాతీయ రహదారికి చేరుకొని గమ్యస్థానాలకు తరలిస్తుంటారు. ఒక్కో లారీపై వంద టన్నులకు పైబడి గ్రానైట్ శిలలను రవాణణ చేస్తున్నారు. దీంతో ఆయా రహదారులు.. ముఖ్యంగా బీఎన్ రోడ్డు ఛిద్రం అవుతున్నాయి. ఈ మార్గాల్లో పలుచోట్ల వున్న కల్వర్టులు, వంతెనలు శిథిలావస్థకు చేరడంతో గ్రానైట్ తరలించే ట్రాలర్ లారీలతో ముప్పు పొంచివుంది. గ్రానైట్ శిలలను తరలించే వాహనాల కారణంగానే వడ్డాది, విజయరామరాజుపేటల వద్ద వంతెనలు కూలిపోయాయి. ఇంతవరకు ఆయా ప్రదేశాల్లో కొత్త వంతెనలు నిర్మించలేదు. తాత్కాలికంగా నిర్మించిన కల్వర్టుల మీదుగా వాహనాలు నడుస్తున్నాయి. ఈ మార్గంలో పాత వాటిల్లో మిగిలింది గోవాడ వద్ద శారదా నదిపై ఉన్న వంతెన. గ్రానైట్ రవాణా వాహనాలు ఈ వంతెన మీదుగా వెళుతున్నప్పుడు ప్రకంపనలు వస్తున్నాయని పలువురు



వాహనదారులు చెబుతున్నారు. చోడవరం- వెంకన్నపాలెం మధ్య రెండు శి?థిల కల్వర్టులు వున్నాయి. గ్రానైట్ వాహనాల ధాటికి వీటికి ముప్పు వాటిల్లితే బీఎన్ రోడ్డులో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గ్రానైట్ లారీల దూకుడుపై పత్రికల్లో కథనాలు వచ్చినా, ప్రజలు ఆందోళనలు చేసినా.. అధికారులు పట్టించుకోవడంలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రహదారులు ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నాయని, గ్రానైట్ శిలలను రవాణా చేసే వాహనాలతో ఛిద్రమై పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందని ఆయా మండలాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రానైట్ లారీల వల్ల రోడ్లు పాడైపోతుంటే ఆర్అండ్‌బీ, రవాణా, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని అంటున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి గ్రానైట్ లారీలను కట్టడి చేయకపోతే బీఎన్ రోడ్డు మరింత దారుణంగా తయారవుతుందని ఆందోళనే చెందుతున్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో బోధన బాగోకపోతే 'ప్రైవేటు'కు వెళ్లండి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** 'మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి. రెండు నెలలపాటు మా ఉపాధ్యాయుల బోధనను పరిశీలించండి. చదువు బాగోలేదని అనిపిస్తే.. మీ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చేర్పించుకోండి" అని జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత ?వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులతో చక్కటి బోధన జరుగుతుందన్న విషయం చాలామంది తల్లిదండ్రులకు తెలియక తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారని అన్నారు అయితే ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలపై తాము నిర్వహిస్తున్న ప్రచారం వల్ల తల్లిదండ్రుల్లో మార్పు వస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులు చక్కని బోధన అందిస్తున్న విషయంతోపాటు చిన్నారుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సౌకర్యాలు, పథకాల గురించి వివరిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనను రెండు నెలలు గమనించాలని, బోధన బాగో లేదనిపిస్తే పిల్లలను మీకు నచ్చిన పాఠశాలలో చేర్పించుకోవచ్చని వివరిస్తున్నామని అన్నారు. గత విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల్లో చదివించిన తల్లిదండ్రులు, ఈ ఏడాది తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తామని చెబుతున్నారని అన్నారు. అయితే కొంతమంది తల్లిదండ్రులు.. గత ఏడాదికి సంబంధించి ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల బకాయిలు వున్నాయని చెప్పగా, ఆయా ప్రైవేటు స్కూళ్ల యజమానులతో తాము మాట్లాడతామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించామన్నారు. డీఈవో వెంట ఎంఈవోలు సింహాచలంనాయుడు, నీలకంఠం, బాలికల హైస్కూల్ హెచ్ ఎం ఐ.వి.రామిరెడ్డి, సీఆర్ పీ కేవీఎం నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ గుమ్మాల సత్తిబాబు, స్థానిక ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వున్నారు.

# ద్విచక్రవాహనంపై నుంచి జారిపడి వృద్ధురాలు మృతి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 24:** మండలంలోని ధర్మవరం గ్రామాని కి చెందిన టి.బంగారమ్మ(65) ద్విచక్రవాహనంపై నుంచి జారిపడి మృతిచెం దింది. సీఐ కథనం మేరకు... ధర్మవరం గ్రామానికి చెందిన బంగారమ్మ తన కుమార్తెను చూసేందుకు తిమిడి బయలు దేరింది. ధర్మవరం నుంచి సీతంపే ట జంక్షన్‌కు ఆటలో చేరుకుంది. అక్కడి నుంచి తిమిడి బస్సులో వెళ్లేందుకు వేచిఉంది. ఇదే సమయంలో ధర్మవరం గ్రామానికి చెందిన మధుసూదనరావు రోడ్డుపై బంగారమ్మను చూసి వాహనం ఆపాడు. తాన కుమార్తె వద్దకు వెళ్తున్నానని చెప్పగా తన బండిపై దింపివేస్తానని బంగారమ్మను ఎక్కించాడు. ఉసిరి జంక్షన్ వద్ద బంగారమ్మ బండిపై నుంచి జారిపడింది. దీంతో తలకు బలమైన గాయమయ్యింది. వెంటనే మధుసూదనరావు బంగారమ్మ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. వారు సంఘటన స్థలానికి చేరుకొని ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి 108లో తీసుకువెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే బంగారమ్మ మృతిచెందిందని తెలిపారు. ఈ మేరకు బంగారమ్మ కుమారుడు శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ కేసు నమోదుచేశారు.

## నాణ్యతాలోపంతో శిథిలమైన ఇళు

క్రైం కౌంటర్ న్యూస్ మే 24: గ్రామం ముంపునకు గురైతే పునరావాసం కల్పిస్తాం. సకల సౌకర్యాలతో ఇళ్లు కట్టిస్తాం. భూములు ఇస్తాం. ఇవీ కళింగదళ్ రిజర్వాయర్ నిర్మాణం సమయంలో ముంపునకు గురైన కురడాలు గ్రామస్థులకు నాటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు. కానీ ఆ హామీలన్నీ నీటిలో కలిసి పోయాయి. కళింగదళ్ రిజర్వాయర్ గర్భంలో ఉన్న కురడాలు గ్రామాన్ని ఖాళీ చేయించి రిజర్వాయర్ కిందభాగంలోని మెట్టు ప్రాంతానికి తరలించారు. తమ భూములు బాగుపడతాయనే ఆశయంతో రిజర్వాయర్ నిర్మాణానికి ఏ మాత్రం గ్రామస్థులు అడ్డుచెప్పలేదు. దీంతో ప్రభుత్వం సుమారు 22 ఇళ్ల నిర్మాణానికి అనుమతించింది. అధికారులు ఒక కాంట్రాక్టర్ ఇళ్ల నిర్మాణ పనులు అప్పగించారు. అక్కడే అమాయకులైన గిరిజనులు మోసపోయారు. ఆ ఇళ్ల నాణ్యతాలోపం రెండేళ్లు దాటిన తరువాత తెలిసింది. చిన్నపాటి వర్షానికే నీరుకారి.. కనీసం నివసించేందుకు యోగ్యత లేకపోవడంతో నాలుగేళ్లకే పూర్తిగా ఇళ్లు ఖాళీ చేసి పూరిగుడిసెల్లో నివాసముంటున్నారు. నేటికి 38 ఏళ్లు అయినా.. తమకు నాణ్యమైన పక్కా ఇళు నిర్మించడం లేదని నిర్వాసిత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా.. తమ ఇళ్ల రాతలు మారడం లేదని వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ, వైసీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలు వీరి ఇళ్లలో మార్పులు తీసుకురాలేదు. గతంలో కనీసం కాలనీలు మంజూరు చేస్తే ఈ ఇళ్లకు మరమ్మతులు చేపట్టి ఎలాగోలా నివాసం ఉంటామన్నా.. కనీసం అధికారులు పట్టించుకోలేదని పలువురు గిరిజనులు వాపోతున్నారు. ఇది పునరావాస కాలనీ కనుక వీటిపై ఎలాంటి ఇళ్లు ఇవ్వమని గతంలో అధికారులు చెప్పారు. దీంతోపాటు పునరావాస లబ్ధిదారులకు ఇందిరమ్మ కాలనీలకు అనర్హులని తేల్చిచెప్పడంతో వారంతా ఆందోళన చెందారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో తమకు న్యాయం చేయాలని వారంతా కోరుతున్నారు.

ఎమ్మెల్యే ఆదుకోవాలి

ప్రభుత్వాన్ని నమ్ముకున్నాక అధికారులు తీవ్రంగా మోసం చేశారు. నేరుగా లబ్ధిదారులకే డబ్బులు అందజేస్తే సరిపోయేది. కానీ కాంట్రాక్టర్‌కు ఇంటి నిర్మాణం బాధ్యత అప్పగించటంతో తీవ్రంగా నష్టపోయాం. కనీసం ఏడాది కూడా ఆ ఇళ్లలో నివసించలేదు. ఇప్పటికీ ప్రభుత్వ సహాయం లేక నిరసించిపోయాం. ఎమ్మెల్యే శిరీష దీనిపై ప్రత్యేక దృష్టి సారించి మమ్మల్ని ఆదుకోవాలి..

– కైలాస్, పునరావాస లబ్ధిదారుడు, కురడాలు

తుఫాన్ సమయంలో ఇక్కట్లు..

తుఫాన్‌ల సమయంతోపాటు భారీవర్షాలకు గ్రామం మొత్తం ముంపునకు గురై గిరిజనుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత తుఫాన్‌ల సమయంలో. రెండు ఇళ్లు కూలిపోయాయి. ఆ సమయంలో గ్రామస్థులంతా బుడార్సింగి పాఠశాల భవనంలో తలదాచుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కాలనీలు మంజూరు చేస్తాం.. చేయూతనందిస్తామని ప్రకటించారే తప్ప గిరిజనులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు.

## కాంట్రాక్టర్లకు జీవీఎంసీ యూనియన్ నేత హుకుం

క్రైం కౌంటర్ న్యూస్ మే 24: జీవీఎంసీ కాంట్రాక్టర్ల సంఘంలో ఒక నాయకుడి వ్యవహారశైలి తీవ్రవివాదాస్పదమవుతోంది. జీవీఎంసీ అభివృద్ధి పనులకు టెండర్లు వేయవద్దని, లాటరీ విధానంలో కాంట్రాక్టర్లకు వర్కులు కేటాయించిన సదరు నేత ఇప్పుడు కమీషన్‌లు ఇవ్వాలని హుకుం జారీచేస్తున్నారు. లాటరీ విధానంలో పనులను అనుమతించేందుకు అధికారులకు డబ్బులు ఖర్చుపెట్టానని, తక్షణం యూనియన్‌కు చెల్లించాలని మెసేజ్‌లు చేస్తున్నారు. కమీషన్ ఇవ్వకపోతే ఇబ్బందిపడేలా చేస్తానని హెచ్చరించడం చర్చనీయాంశమవుతోంది.

జీవీఎంసీ పరిధిలో సుమారు 430 మంది వరకు కాంట్రాక్టర్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారిలో 250 మంది నిరంతరం ఏదో ఒక అభివృద్ధి పనిచేస్తుంటారు. జీవీఎంసీ ఏదైనా అభివృద్ధిపని చేయాలనుకుంటే ఈ-ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్లు పిలుస్తుంది. అర్హులైన కాంట్రాక్టర్లు బిడ్‌లు దాఖలు చేస్తే ఎవరు ఎక్కువ లెస్‌కు వేస్తే వారికి టెండర్‌ను ఖరారుచేసి అగ్రిమెంట్ చేసుకుంటారు. దీనివల్ల జీవీఎంసీకి లెస్‌లరూపంలో డబ్బు ఆదా అవడంతోపాటు ఎక్కువ లెస్‌కు టెండర్ వేసినవారికి పారదర్శకంగా పనులు దక్కుతాయి.

ఆ నేతదే హవా

జీవీఎంసీ కాంట్రాక్టర్ల సంఘంలో మొదటిసారి పదవి దక్కించుకున్న ఒకరు ఇంజనీరింగ్, ఫైనాన్స్ విభాగంలోని ముఖ్య అధికారులను గుప్పిట్లో పెట్టుకుని, తాజాగా కాంట్రాక్టర్లను తన అదుపాజ్ఞలో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందులో భాగంగానే టెండర్లలో ఎవరికివారు బిడ్‌లు వేయవద్దని, అందరూ ఏకాభిప్రాయంతో లాటరీ ద్వారా పనులు పంచుకుంటే అధిక లాభాలు వస్తాయని హితబోధ చేశారు. లాటరీలో ఎంపికైన వ్యక్తి మాత్రమే ఒకటి, రెండు శాతం మించకుండా లెస్‌కు బిడ్ చేసి, మరొకరు, లేదా ఇద్దరితో మరింత తక్కువ లెస్‌కు బిడ్ వేసి అనుకున్న వ్యక్తికే టెండరు దక్కేలా చేయడం ప్రారంభించారు. అయితే సదరు నేత తన బంధువులు, అస్మదీయులైన వారికి మంచి పనులు దక్కేలా చేస్తున్నారంటూ కొందరు కాంట్రాక్టర్లు బహిరంగంగానే ఆరోపించడంతో పాటు లాటరీ విధానానికి తాము వ్యతిరేకమని ప్రకటించారు. అలాంటివారిని తన చెప్పుచేతల్లో ఉన్న ఇంజనీరింగ్, ఫైనాన్స్ విభాగంలోని కీలక అధికారుల ద్వారా బెదిరించి తన దారికి తెచ్చుకున్నారు.

కమీషన్ కోసం ఒత్తిడి

ఇదిలావుండగా ఇప్పటివరకు లాటరీద్వారా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు రెండుశాతం చొప్పున యూనియన్‌కు కట్టాల్సిందేనంటూ గ్రూపులో సదరునేత మెసేజ్ పెట్టడంతో కాంట్రాక్టర్లు అవాక్కవుతున్నారు. వర్కులను లాటరీద్వారా పంచుకోవడానికి సహకరించిన ఇంజనీరింగ్ అధికారులకు తాను ఇప్పటికే రూ.లక్షల్లో ఖర్చుపెట్టానని, ఆ మొత్తాన్ని యూనియన్ ఖాతానుంచి నుంచి వాడేసినందున, కాంట్రాక్టర్లంతా తాము తీసుకున్న పనుల మొత్తంలో రెండుశాతం చొప్పున యూనియన్‌కు చెల్లించాలని హుకుం జారీచేయడం చర్చనీయాంశంగా మారింది. తన పరపతి పెంచుకోవడం కోసం అధికారులకు డబ్బులు ఇస్తే, వాటిని కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా రెండుశాతం ఇవ్వకపోతే వారికి తర్వాత పనులు రాకుండా, బిల్లులు నమోదు చేయకుండా ఇంజనీరింగ్ అధికారులు, ఎంబుక్ రికార్డింగ్, జనరల్ ఓచర్ వచ్చిన బిల్లులకు చెక్‌లు రాయకుండా అకౌంట్స్ విభాగం అధికారులతో ఇబ్బందులకు గురిచేస్తానని బెదిరిస్తున్నారని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

## ఉపాధి' పనులు చేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కరువు

క్రైం కౌంటర్ న్యూస్ మే 24: ఉపాధి వేతనదారులు భానుడి ప్రతాపానికి విలవిల్లాడుతున్నారు. పనులు చేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక ఉసూరుమంటున్నారు. ఎండ వేడి, ఉక్కపోతకు ఉక్కిబిక్కిరి అవుతున్నారు. చివరకు వడదెబ్బ లక్షణాలతో ఆసుపత్రి పాలవు తున్నారు. జిల్లాలోని 15 మండలాల్లోనూ ఉపాధి వేతనదారుల పరిస్థితి ఇలానే ఉంది. రోజూ ఉదయం 6గంటల నుంచి 10గంటల వరకు , మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు వేతనదారులతో ఉపాధి పనులు చేయిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో పని వేళల్లో మార్పులు చేసినప్పటికీ ప్రయోజనం ఉండడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో ఎండతీవ్రత ఉదయం 7 గంటల నుంచే ఎక్కువగా ఉండడం, పనులు చేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కొరవడడంతో వేతనదారులు వడదెబ్బకు గురై ఇబ్బందులు పడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

– జిల్లాలోని 15 మండలాల్లో 450 గ్రామ పంచాయతీల్లో సుమారు 383 ఉపాధి పనులు జరుగుతున్నాయి. రోజూ 1,68,759 మంది కూలీలు పనులు చేస్తున్నారు. వర్షపు నీటి సంరక్షణలో భాగంగా సోక్‌పిట్స్, ట్రెంచ్‌లు, చెరువు చానల్స్, ఫాంపాండ్స్ వంటి పనులు చేపడుతున్నారు. అయితే పనులు చేస్తున్న ప్రదేశాల్లో వేతనదారులకు రక్షణగా ఎక్కడా కూడ నిలువ నీడ ఉండడం లేదు. గుక్కెడు నీరు కూడా దొరకడం లేదు. దీంతో ఉపాధి వేతనదారులు వడదెబ్బకు గురై ఆరోగ్య సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

– నిబంధనల మేరకు ఉపాధి పనులు ప్రదేశంలో నీడకోసం టెంట్లు, తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పనిముట్లతో పాటు కూలీలకు ప్రథమ చికిత్స అందించేందుకు ఫస్ట్‌ఎయిడ్ కిట్లు వంటివి అందుబాటులో ఉంచాలి. కానీ అవేవీ కానరావడం లేదు.

– గతంలో మార్చి నుంచి వేసవి అలవెన్స్‌లను ఉపాధి వేతనాలతో కలిపి చెల్లించేవారు. కానీ అవి కూడా గత కొంతకాలంగా వేతనదారులకు చెల్లించడం లేదు.

– కొంతమంది వేతనదారులు తమ ఇంటి వద్ద నుంచి మజ్జిగ, తాగునీరు, తలకి టోపి వంటివి వారితో పాటు తీసుకువెళ్లి ఎండబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొందరు డీహైడ్రేషన్‌కు గురై సొమ్మసిల్లిపడితున్నారు.

– ముఖ ఆధారిత నమోదు (ఎఫ్ఆర్ఎస్) సక్రమంగా కాకపోవడంతో పనులు చేసే ప్రదేశంలో కూలీలు ఎండల్లోనే నిరీక్షించాల్సి వస్తోంది.

– సీతంపేట ఏజెన్సీలో రోజూ 40 నుంచి 44డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఉపాధి పనులు చేసే కూలీలు వడదెబ్బకు లోనై ఆసుపత్రులు పాలవుతున్నారు. జ్వరం, వాంతులు, తలనొప్పి, ఒళ్లునొప్పులు, వికారం



వంటి లక్షణాలతో ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతుతున్నారు. గడచిన కొద్ది రోజులుగా డీ హైడ్రేషన్ కేసులతో దోనుబాయి, కుసిమి, మర్రిపాడు పీహెచ్‌సీలతో పాటు సీతంపేట ఏరియా ఆసుపత్రి వడదెబ్బ రోగులతో కిటకిటలాడుతోంది. డీ హైడ్రేషన్‌కు గురై సీతంపేట ఏరియా ఆసుపత్రిలో చేరుతున్న వేతన దారులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని, ఈ పరిస్థితిని ఎంపీడీవోకు వివరించామని ఆసుపత్రి పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావు చెప్పారు. ఎండ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కొద్దిరోజులు ఉపాధి పనులు నిలుపుదల చేస్తే బావుంటుందని తెలియజేశామన్నారు.

కనీస సౌకర్యాలు లేక..

' కొంతకాలంగా రుక్మిణిగూడ, మొగదార, మొగదారగూడ గ్రామ పరిసరాల్లో ఉపాధి పనులు చేస్తున్నాం. అయితే అక్కడ కనీససౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. పనివేళల్లో మార్పులు తీసుకొచ్చినప్పటికీ నిలువనీడ లేక వడదెబ్బకు గురవుతున్నాం. ఎండవేడికి తట్టుకోలేక మా గ్రామంలో కొందరు ఉపాధి పనులకు రావడమే మానేశారు. ' అని రుక్మిణిగూడకు చెందిన ఉపాధి వేతనదారుడు సవర రుగ్గయ్య తెలిపాడు.

ఏపీడీ ఏమన్నారంటే..

ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో వేతనదారుల కోసం టెంట్లు, తాగునీరు, మజ్జిగ, ప్రథమ చికిత్స కిట్లు గతంలో అందుబాటులో ఉండేవి.. అయితే ఇప్పుడు అవేవీ పనులు పనిచేసే ప్రదేశం లో లేవు. దీనిపై ప్రభుత్వానికి నివేదించాం. అని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ శ్రీహరి తెలిపారు.

## ఫుట్‌పాత్‌లపై కార్ల లో అమ్మకాలు




క్రైం కౌంటర్ న్యూస్ మే 24: నగరంలోని రామకృష్ణా బీచ్ శని, ఆదివారాల్లో వారపుసంతను తలపిస్తోంది. ఫుట్‌పాత్‌లు,పార్కులను ఆక్రమించి అన్ని రకాల వ్యాపారాలు ఇక్కడ సాగిపోతున్నాయి. సందర్శకులు ఫుట్‌పాత్‌లపై నడిచే అవకాశమే కనిపించడం లేదు. గతంలో బీచ్, దానికి ఆనుకొన్న ఫుట్‌పాత్‌పై మొక్కజొన్న పొత్తులు, మురీమిక్చర్, వేరుశనగలు, ఐస్‌క్రీమ్‌లు, కూల్‌డ్రింక్‌లు తదితర ఆహార పదార్థాలు విక్రయించేవారు. వేసవి సెలవులు, ఎండల ధాటికి శని, ఆదివారాల్లో కుటుంబాలతో సహా సేదతీరడానికి బీచ్‌కు తరలివస్తున్నారు. ఈ రెండు రోజుల్లో ఆర్‌కే బీచ్ కిక్కిరిసిపోతోంది. వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేయాలో తెలియక చోదకులు అవస్థలు పడుతున్నారు. దీంతో రోడ్డు పక్కనే స్కూటర్లు, బైకులు పెట్టి వెళ్లిపోతున్నారు. కార్లను కూడా అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సిన పోలీసులు యంత్రాలు పట్టుకొని చలాన్లు రాయడం, పెండింగ్ చలాన్లు వసూలు చేయడంలో బిజీగా ఉంటున్నారు. ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు కనీస చర్యలు తీసుకోవడం లేదు.

ఇటీవల కొత్త వ్యాపారాలు

ఇటీవల బీచ్ రోడ్డులో కొత్త వ్యాపారాలు ప్రారంభమయ్యాయి. ఉచిత ప్రచారాలకు, రూపాయి ఖర్చు లేకుండా వ్యాపారం చేసుకోవచ్చునని చాలామంది చిన్న చిన్న బండ్లు, టెంట్లు వేసి విక్రయాలు చేస్తున్నారు. ఒక జ్యువెలరీ షాపు బంగారు నాణేలు విక్రయించింది. తాజాగా రడీమేడ్ దుస్తులు, పూలమొక్కలు, జాగింగ్ దుస్తులు, ఇంట్లో అలంకరణ సామగ్రి, ఇలా సంతల్లో దుకాణాలు పెట్టినట్టు ఫుట్‌పాత్‌లపై కార్లు పెట్టి వ్యాపారాలు సాగిస్తున్నారు. అయినా పోలీసులకు ఇవేమీ కనిపించడం లేదు. ఆయా దుకాణాల వద్దకు జనం భారీగా చేరుకుని, ట్రాఫిక్ స్తంభించినా పట్టించుకోవడం లేదు. ఇలాంటి అనధికార వ్యాపారాలను కట్టడి చేయాల్సిన బాధ్యత జీవీఎంసీపైన, ట్రాఫిక్‌ను చక్కదిద్దాల్సిన బాధ్యత పోలీసులపైనా ఉంది.

తూతూమంత్రంగా తరలింపు

అనధికార వ్యాపారాలకు సంబంధించిన ఫొటోలు తీసేందుకు 'ఆంధ్రజ్యోతి' ప్రయత్నిస్తుండగా ఇదేదో ఇబ్బందికరంగా మారుతుందని భావించిన జీవీఎంసీ అధికారులు హడావుడిగా ఒకటి రెండు దుకాణాలను తరలించారు. మిగిలిన వాటిని అలానే వదిలేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల యాజమాన్యా లు ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారించాయి. కొన్నేళ్లుగా విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లోని బీఈడీ కాలేజీల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంతోమంది విద్యార్థులు చేరుతున్నారు. దీనికి ప్రత్యేక కారణం ఉంది. ఆయా రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఫీజు చెలిస్తే చాలు. తరగతులకు హాజరుకపోయినా ఆ బాధ్యతను యాజమాన్యాలు చూసుకుం టాయి. సాధారణంగా కౌన్సెలింగ్‌లో సీటు దక్కించుకున్న విద్యార్థుల నుంచి నామమాత్రపు ఫీజులు వసూలు చేస్తారు. అయితే యాజమాన్య కోటా సీట్లను భర్తీ చేసుకుంటే భారీగా ఆదాయం సమకూరుతుంది. రాష్ట్రానికి, చెందిన విద్యార్థులకు ఈ కోటా సీట్లు కేటాయిస్తే ఒక్కో సీటుకు రూ.40 వేల నుంచి రూ.60 వేలకు మించి రాదు. అదే ఛత్తీస్‌గఢ్, ఒడిశా తదితర రాష్ట్రాల విద్యార్థుల నుంచి ఒక్కో ఏడాదికి రూ.లక్ష నుంచి రూ.1.5 లక్షల వరకు వసూలు చేసుకోవచ్చు. పరీక్ష ఫీజులు, ఇతర ఫీజుల పేరుతో మరో రూ.50 వేల వరకు లాగేస్తుంటారు. అంటే ఒక్కో విద్యార్థి నుంచి ఏడాదికి రూ.2 లక్షల వరకు గిట్టుబాటు అవుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల విద్యార్థులను ఆకట్టుకునే పనిలో అనేక కాలేజీ యాజమాన్యాలు నిమగ్నమయ్యాయి. బీఈడీ కోర్సుల్లో చేరాలన్న ఆసక్తిగల వారిని గుర్తించి, ముందుగానే సీట్లు రిజర్వు చేసుకోవాలని వల వేస్తున్నాయి. ఈ మేరకు కొందరు ఏజెంట్లను కూడా నియమించుకున్నట్టు సమాచారం.

ర్యాటిఫికేషన్ చేపట్టరా.?

ఏయూ పరిధిలోని బీఈడీ కాలేజీల్లో మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, భవ నాలు, ఇతర సదుపాయాలను పరిశీలించి వాటిని అధికారులు ర్యాటిఫై చేయాలి. అయితే వర్సిటీ అధికారులు డిగ్రీ, పీజీ కాలేజీల ర్యాటిఫికేషన్ ప్రక్రియను చేపట్టారని, బీఈడీ, బీపీఈడీ, ఎంపీఈడీ కాలేజీల ర్యాటిఫికేషన్ ప్రక్రియను పట్టించుకోలేదని పలువురు చెబుతున్నారు.

ఎఫ్ఆర్ఎస్ అమలుతో చెక్..

రాష్ట్ర ప్రభుత్వం బీఈడీ, డిగ్రీ, పీజీ, లా, ఇతర కోర్సులు నిర్వహించే కాలేజీల్లో ఎఫ్ఆర్ఎస్ అమలుచేయాలని నిర్ణయించింది. ఇప్పటికే అయిన ప్పటికీ అనేక కాలేజీలు దీనిని పట్టించుకోకుండా ఇతర రాష్ట్రాల విద్యార్థుల కు ప్రవేశాలు కల్పించేందుకు సిద్ధమవుతున్నాయి. ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలుచేస్తే అడ్డగోలు వ్యవహారాలకు చెక్ పడుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## ఇళ్లలోకి వరదనీరు వచ్చేలా తూరల ఏర్పాటు..!

క్రైం కౌంటర్ న్యూస్ మే 24: జాతీయ రహదారి నిర్మాణంలో ఇటీవల భాగంగా పలుచోట్ల రోడ్డుకు ఇరువైపులా వరదనీరు పారేలా ఎన్‌హెచ్ అధికారు లు పనులు చేపట్టారు. ఇందులో భాగం గా స్థానిక సీఆర్‌ఆర్ కాలనీ సమీపంలో జాతీయ రహదారిపై పెద్ద పెద్ద తూరలు ఏర్పాటు చేశారు. రోడ్డుపై నీరు నిలువ కుండా జాగ్రత్తలు తీసుకునేందుకు డ్రె యినేజీ ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఒకవైపు నుంచి మరోవైపునకు వర్షం నీరు రోడ్డు కింద నుంచి వెళ్లేందుకు తూరలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వరదనీరు ఇళ్ల మీద పడుతుందని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నా రు. సుమారు 100 ఇళ్లు ఉన్న ప్రాంతం లో వర్షాకాలంలో ఆ తూరల వెంట వచ్చే వరదనీటితో ఇబ్బందులు తప్పవని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరి ష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధు ల్ని, అధికారులను కోరుతున్నారు. తమ ఇళ్ల మీదకు వరదనీరు వచ్చేలా పనులు జరుపుతున్నారని, ఇప్పటికే గ్రామంలో ఎన్‌హెచ్ రోడ్డు నిర్మాణం పేరుతో గ్రామంలో సగం మంది భూములు కోల్పోవాల్సి వచ్చిందని, ఇప్పుడు ఇళ్ల మధ్య ఎటువంటి డ్రెయినేజీ సదుపాయం లేకుండా తూరలు ఏర్పాటు చేయడం వల్ల తీవ్రంగా నష్టపోతామని వాపోతున్నారు.

# సినిమా



## శోభన్ బాబు గురించి ఆ స్టార్ నటి అలా అనేసిందేంటి?

టాలీవుడ్ లో ది మోస్ట్ హ్యాండ్సమ్ హీరోల్లో శోభన్ బాబు ఒకరని చెప్పవచ్చు. అందుకే ఆయనకు అందాల నటుడు, సోగ్గాడు, అంధ్రా అందగాడు.. ఇలా చాలా పేర్లు, బిరుదులు ఉన్నాయి. కొన్ని సినిమాల్లో ఆయన హీరోయిన్ల కంటే అందంగా కనిపించారంటే అతిశయోక్తి కాదు. అందుకే సామాన్యులే కాదు సెలబ్రిటీలు కూడా శోభన్ బాబును లైక్ చేసేవారు. ఇక హీరోయిన్లు అయితే సోగ్గాడితో కలిసి నటించడానికి పోటీ పడేవారు. అలా సుమారు 35 ఏళ్ల తన సినిమా కెరీర్ లో దాదాపు 200 కు పైగా సినిమాల్లో నటించారు శోభన్ బాబు. అందులోనూ దాదాపు అన్నీ హీరో పాత్రలే. ఏవో రెండు మూడు సినిమాల్లో మాత్రమే సహాయక నటుడిగా కనిపించారు. సినిమాల సంగతి పక్కన పెడితే.. డబ్బు విషయంలో శోభన్ బాబు చాలా నిక్కచ్చిగా వ్యవహరించేవారు. సినిమాల్లో సంపాదించిన డబ్బునంతా రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టేవారు. ఈ క్రమంలోనే ఆయన భారీగా ఆస్తులు పోగేసినట్లు సమాచారం. అయితే డబ్బు విషయంలో శోభన్ బాబు చూపిన అతి జాగ్రత్త ఆయనకు కొంచెం చెడ్డ పేరు తీసుకొచ్చిందన్న ప్రచారం ఉంది. పెద్దగా డబ్బులు ఖర్చు పెట్టడని, దాన ధర్మాలు చేసేవారు కూడా కాదని కొంత మంది ఆయన గురించి తప్పుగా అర్థం చేసుకున్నారు.

అయితే శోభన్ బాబు గుప్త దానాలు చేశారని, అయితే వాటిని ఎక్కడా చెప్పుకోలేదని కృష్ణం రాజు లాంటి హీరోలు శోభన్ బాబును కొనియాడారు. అయితే సీనియర్ నటి రమాప్రభ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ శోభన్ బాబు గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ' సినిమా ఇండస్ట్రీలో ఒక్కొక్కరు ఒక్కోలా ఉంటారు. శోభన్ బాబు విషయానికి వస్తే.. చాలా పీనా సోడు, పక్కా బిజినెస్ మైండ్, నోరు తెరిస్తే డబ్బు గురించి తప్పితే వేరే విషయం మాట్లాడడు. ఎవరికీ రూపాయి ఇవ్వడు. తన తిండే తాను తినడు. తన బట్టలు తాను వేసుకోడు. ఆయన గురించి ఇంతకంటే ఏం చెప్పలేను' అని చెప్పుకొచ్చారు రమా ప్రభ.అయితే డబ్బు విషయంలో తన ఆలోచనలు, ప్రణాళికల గురించి ఓ ఇంటర్వ్యూలో శోభన్ బాబు ఇలా మాట్లాడారు. ' చాలా మంది నన్ను పిసినారి అంటున్నారు. ఎన్టీఆర్ ఓ మాట అంటుండేవారు. నా అభిమానులందరికి తలా ఒక్క రూపాయి ఇచ్చుకుంటూ వెళ్తే.. ఆతరువాత ఆ రూపాయి నేను అందరిని అడుక్కోవలసి వస్తుంది.. అని అనేవారు. అందుకే నేను అపాత్రదానం చేయను. అర్థం లేని చోట ఎక్కువ ఖర్చు పెట్టను. నన్ను నమ్ముకున్న 60 కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని నేను డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉంటాను. ఆ 60 కుటుంబాలకు నేను ఎంత చేశాను, ఏం చేశాను, ఎంత మంది నావల్ల చదువుకుంటున్నారు అనేది నేను ఎప్పుడు ఎక్కడా చెప్పలేదు. దానం చేసి చెప్పుకోవలసిన అవసరం కూడా లేదు. ఎవరు ఎన్ని అన్నా.. నేను ఏం చేశాను అన్నది నాకు తెలుసు' అని శోభన్ బాబు ఫుల్ క్లారిటీ ఇచ్చారు.



## పచ్చి మామిడి కాయతో ఆరోగ్యానికి పిచ్చి లాభాలు.



వేసవి రాగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది పండ్ల రాజైన మామిడి పండు. ఆ తియ్యని, రసవంతమైన రుచిని ఇష్టపడని వారుండరు. అయితే కేవలం పండు మాత్రమే కాదు.. పుల్లగా ఉండే పచ్చి మామిడికాయ కూడా ఈ సీజన్‌లో ఒక అమృతం లాంటిదనే చెప్పాలి. ఉగాది పచ్చడి నుండి నోరూరించే ఆవకాయ వరకు, ఘాటైన చట్నీల నుండి చల్లని ఆమ్ పన్నా వరకు పచ్చి మామిడికాయలను ప్రతి ఇంట్లో రకరకాలుగా వాడుతుంటారు. పచ్చి మామిడికాయ కేవలం నోటికి రుచిని అందించడమే కాదు.. ఎండ తీవ్రత నుండి మన శరీరాన్ని కాపాడే బోలెడన్ని పోషకాల గని అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్ ఎ, సి, కె, బి6 లతో పాటు ఫైబర్, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవిలో పచ్చి మామిడికాయను మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ఆ 6 అద్భుత ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

### జీర్ణక్రియకు అమృతం.. మలబద్ధకానికి చెక్

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పచ్చి మామిడికాయలలో పీచుపదార్థం అత్యధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. వేసవిలో వేడి వల్ల వచ్చే మలబద్ధకం, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యలను నివారించడంలో పచ్చి మామిడికాయ ఒక దివ్యౌషధంగా పనిచేస్తుంది.

### నిగనిగలాడే చర్మం.. దృఢమైన జుట్టు

పచ్చి మామిడిలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, జింక్, ఐరన్, విటమిన్ ఇ వంటి పోషకాలు మీ జుట్టుకు, చర్మానికి అద్భుతమైన పోషణను అందిస్తాయి. ఇందులోని విటమిన్ సి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మంపై ముడతలు పడకుండా గ్లో తెస్తుంది. అలాగే ఐరన్, జింక్ జుట్టు కుదుళ్లను బలపరిచి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

### గుండె ఆరోగ్యానికి శ్రీరామరక్ష

పచ్చి మామిడికాయలలో శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడే పవర్‌ఫుల్ యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. అంతేకాకుండా వాటిలోని ఫైబర్, పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. తద్వారా మొత్తం గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

### డయాబెటిస్ ఉన్నవారికి కూడా సేఫ్

పచ్చి మామిడికాయకు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. దీనివల్ల ఇది తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇందులో పీచుపదార్థం అధికంగా ఉండటం వల్ల, ఇది మధుమేహ రోగుల మెటబాలిజానికి ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఊరగాయల రూపంలో కాకుండా పచ్చి ముక్కలుగా లేదా పన్నా రూపంలో తీసుకోవడం మంచిది.

### డీహైడ్రేషన్, వడదెబ్బ నుండి రక్షణ


ఎండల్లో తిరగడం వల్ల శరీరం లోని సోడియం క్లోరైడ్, స్వేదం రూపంలో బయటకు పోయి నీరసం వస్తుంది. పచ్చి మామిడికాయను కొద్దిగా ఉప్పు చల్లుకుని తినడం వల్ల లేదా దాని జ్యూస్ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ఇది వడదెబ్బ తగలకుండా బాడీని చల్లబరుస్తుంది.

### లివర్, గాల్ బ్లాడర్ క్లీనింగ్

పచ్చి మామిడి ముక్కలను నమలడం వల్ల లాలాజలం, పిత రసం ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, ప్రేగులలో బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లను అరికట్టడానికి ఎంతగానో తోడ్పడుతుంది.

పచ్చి మామిడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దీనిని అతిగా తినకూడదు. ముఖ్యంగా కాయ కోసినప్పుడు వచ్చే జిగురు నోటికి లేదా పెదవులకు అంటకుండా జాగ్రత్తపడాలి, లేదంటే బొబ్బలు వచ్చే అవకాశం ఉంది.

## బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి



మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరో ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి, నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది. ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

## యార్కర్ కింగ్ కెరీర్‌లోనే చెత్త సీజన్..




ముంబై ఇండియన్స్ వెన్నుముక, ప్రపంచ స్థాయి మేటి ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఐపీఎల్ 2026 సీజన్ ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఈ ఏడాది లీగ్ దశలో ఘోరంగా విఫలమైన బుమ్రా, తన కెరీర్‌లోనే అత్యంత పేలవమైన ప్రదర్శనను నమోదు చేశాడు. 2015 తర్వాత అతను ఈ స్థాయిలో వికెట్లు తీయలేక ఇబ్బంది పడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.ముంబైలోని వాంఖెడే స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తాము మొదట బౌలింగ్ చేస్తున్నట్లు ప్రకటిస్తూ, బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పించినట్లు తెలిపాడు. బుమ్రా స్థానంలో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చాడు. కాగా, ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఈ మ్యాచ్‌లో విజయం అత్యంత కీలకంగా మారింది. ఇప్పటికే పాయింట్ల పట్టికలో అగ్రస్థానాల్లో నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు మే 26న క్వాలిఫయర్ 1లో తలపడనుండగా, మూడో స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మే 27న ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది.ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ సాధించిన విజయాల్లో బుమ్రా పాత్ర అసాధారణమైనది. 2013లో అరంగేట్రం చేసినప్పటి నుంచి 158 మ్యాచుల్లో 187 వికెట్లు పడగొట్టి లీగ్‌లోనే అత్యుత్తమ బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. కానీ ఈ 19వ సీజన్ మాత్రం అతనికి ఏమాత్రం కలిసిరాలేదు. ఈ సీజన్లో తాను ఆడిన మొదటి 6 మ్యాచుల్లో బుమ్రా ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. మొత్తం 13 మ్యాచుల్లో కేవలం 4 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగాడు. అతని పరుగుల నియంత్రణ రేటు 8.36 గా బాగున్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. అతని బౌలింగ్ సగటు కూడా 102.50 కి పడిపోయింది. గతంలో 2013, 2014, 2015 సీజన్లలో మాత్రమే బుమ్రా సింగిల్ డిజిట్ వికెట్లకు పరిమితమయ్యాడు. ఆ తర్వాత ప్రతి సీజన్లోనూ కనీసం 15 కి పైగా వికెట్లు తీస్తూ వచ్చాడు. ముఖ్యంగా 2020లో 27 వికెట్లు తీసి ముంబైకి ఐదోసారి ట్రోఫీని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. బుమ్రా ఫామ్ కోల్పోవడం వెనుక ఉన్న కారణాలను ముంబై ఇండియన్స్ ప్రధాన కోచ్ మహేల జయవర్ధనే విశ్లేషించారు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ 2026 టోర్నమెంట్‌లో బుమ్రా చిన్న చిన్న శారీరక ఇబ్బందులతో ఆడాడని, ఆ ప్రభావం ఐపీఎల్‌పై పడిందని పేర్కొన్నారు. ప్రపంచకప్ ఒత్తిడి, శారీరక అలసట కారణంగానే అతను తన పాత లయను అందుకోలేకపోయాడు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.